

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శుక్రవారం | అక్టోబర్ 27, 2023 | www.navatelangana.com



అక్రమంగా గుడిసెలు వేస్తే కఠిన చర్యలు

అక్రమంగా వెలసిన గుడిసెలను తొలగిస్తాం
శామీర్‌పేట ఆర్ఐ సుమలత
అక్రమంగా వెలసిన గుడిసెలను పరిశీలన

వివరాలు 8 లో...

ఘరానా రౌడీషీటర్ ఖైసర్ అరెస్టు

- రూ.100కోట్లు సంపాదించిన నేరస్తులు
- 22 క్రిమినల్ కేసులు, పీడీ యాక్టు నమోదు
- హత్యలు, భూకబ్జాలు, అమాయకులపై దాడులు, బెదిరింపులో వసూళ్లు



వివరాలు 8 లో...

రక్తనాళాల్లో బ్లాక్.. పేరుకుపోయిన కాల్షియం..




- 68 ఏళ్ల మహిళకు అరుదైన గుండె సమస్య
- బ్లాక్ కారణంగా 18కి పడిపోయిన హృదయ స్పందన రేటు
- పేస్‌మేకర్ పెట్టి, ఆపై కాల్షియం పగలగొట్టిన అమోర్ వైద్యులు
- అత్యాధునిక వైద్య సదుపాయాలతో సాధ్యమైన చికిత్స

నవతెలంగాన- సిటిబ్యూరో వార్తలు లోపలి పేజీల్లో...

తనిఖీలు సమర్థవంతంగా నిర్వహించాలి

- రూ.50వేలపైన సీజ్ చేసిన డబ్బు పార్టీలకు సంబంధించినదా కాదా నివేదికలో పొందుపర్చాలి
- పట్టుబడిన డబ్బు పార్టీలకు సంబంధించిన దైతే కేసు నమోదు చేయాలి
- ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్‌కు సూచించిన ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్





నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో ఎన్నికలు సజావుగా పారదర్శకంగా జరిగేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు ప్రధాన భూమిక ఉంటుందని, అందుకు తనిఖీలు సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్.ఎస్.టీలకు ఎం.సీ.సీ. నోడల్ అధికారి, ఈ.వీ.డీ.ఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్‌లతో కలిసి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల సంబంధిత నగదు, లిక్కర్, అక్రమ తరలింపు నిరోధించడానికి తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. బంగారం వెండి ఇతర వస్తువులు సీజ్ చేసి సంబంధిత సమాచారాన్ని ప్రతి రోజు రిటర్నింగ్ అధికారి ద్వారా జిల్లా ఎన్నికల అధికారికి సమర్పించాలని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు తమ మొబైల్‌లో ఈ.ఎస్.ఎం.ఎస్ (ఎక్స్పెండిచర్, సీజర్, మేనేజ్మెంట్ సిస్టమ్) అప్లికేషన్ ద్వారా రోజువారీగా ఎన్నికల సంబంధిత సీజ్ చేసిన వివరాలను 13లో...

అదే ఉత్కంఠ!

- కొలిక్కిరాని కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక
- కీలకమైన ఆరు స్థానాలు పెండింగ్‌లోనే..
- ఆశావహుల్లో అయోమయం

నవతెలంగాణ-సిటీబ్యూరో

కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై నరాలు తేగే ఉత్కంఠ కొనసాగుతోంది. ఢిల్లీలో రెండురోజులుగా జరుగుతున్న కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో అభ్యర్థుల తుది జాబితా అంశం ఓ కొలిక్కి వస్తుందని అంతా భావించారు. కానీ అధిష్టానం రెండో జాబితాపై ఏటు తేల్చకపోయింది. ఇక గురువారం జరగాల్సిన సీఈసీ భేటీ కాస్త నేటికీ వాయిదా పడింది. దీంతో ఆశావహుల్లో నైరాశ్యం అలుముకుంది. హైదరాబాద్, మేడ్చల్ జిల్లాలోని 20 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కీలకమైన ఆరు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించలేదు. దీంతో ఆయా నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. టికెట్ ఎవరికీ ఇస్తారోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రచారమూ అంతంతమాత్రంగానే నడుస్తోంది. మరోవైపు ఇప్పటికేటికెట్‌లభించిన నేతలు ప్రచారం పర్వంలో మునిగిపోయారు. ముషీరాబాద్‌లో అంజన్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ అదం సంతోష్ కుమార్, గోషామహల్ సునీత్ రావు, సనత్‌నగర్ కోట నీలిమ, నాం పల్లిలో ఫిరోజ్ ఖాన్, మల్కాజిగిరిలో మైనంపల్లిహన్మంతరావు, ఉప్పల్ పరమేశ్వర్ రెడ్డి, మేడ్చల్ వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ కొలన్ హన్మంత్ రెడ్డి గడప గడపకు కాంగ్రెస్ పేరుతో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునేలో పడ్డారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీమ్‌లను ప్రజల్లోకి తీసుకువేళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఇక పెండింగ్ స్థానాలకు అభ్యర్థుల ప్రకటన వెలువడితే ప్రచారం మరింత జోరందుకుంటుందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

పల్లవి మోడల్స్ స్కూల్ బస్సు ఢీకొని క్లీనర్ జ్యోతి మృతి

నవతెలంగాణ-కంటోన్మెంట్

"పల్లవి మోడల్ హైస్కూల్" అ జ్యోతి (42) క్లీనర్ గా పనిచేస్తున్న జ్యోతికి అదే పాఠశాలకు చెందిన బస్సు ఢీకొనటంతో అక్కడికక్కడ చనిపోన ఘటన బోయిన పల్లి పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే అస్మాత్ పేట చెందిన జ్యోతి గత 12 ఏండ్ల నుంచి మోడల్ స్కూల్ లో వాహనం క్లీనింగ్ చేసే విధులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తుంది. తనతో పాటు ఆమె భర్త యాదగిరి సెక్యూరిటీగార్డ్‌గా పని చేస్తున్నాడు.ప్రతి రోజు లాగానే స్కూల్ కి చెందిన పార్కింగ్ గ్రౌండ్ లో నిన్న ఉదయం



13లో...

6:23 నిమిషాలకు బస్సు శుభ్రం చేసి,మరో బస్సుని శుభ్రం

పొలిటికల్ అడ్వర్టయిజ్‌మెంట్, పెయిడ్ న్యూస్‌పై ప్రత్యేక దష్టి సారించాలి

- ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారమయ్యే వార్తలను రికార్డు చేయాలి
- మీడియా మానిటరింగ్ కమిటీతో జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పొలిటికల్ అడ్వర్టయిజ్‌మెంట్, పెయిడ్ న్యూస్‌పై ప్రత్యేక దష్టి సారిం చాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, మీడియా సర్టిఫికేషన్, మీడియా మానిటరింగ్ కమిటీ చైర్మన్ రోనాల్డ్ రోస్ అన్నారు. గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏం.సీ. ఏం.సీ కమిటీ నియమించిన సభ్యులతో తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన సంమావేశంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్,



జిల్లా డిప్యూటీ ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ రోనాల్డ్ రోజ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా ఏం.సీ.ఏం.సీ కమిటీ నియమించడం జరి గిందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారంగా అడ్వర్టయిజ్‌మెంట్, పెయిడ్ న్యూస్‌పై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. అంతేకాకుండా మిగతా 4లో...

c
m
y
k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శుక్రవారం | అక్టోబర్ 27, 2023 | www.navatelangana.com

అమ్మవారి శోభాయాత్ర

నవతెలంగాణ-కాప్రా

కాప్రా సర్కిల్ పరిధిలోని కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో ప్రతిష్టించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు వేడుకలకు ఉత్సవ కమిటీ కన్వీనర్ ఏ.వీ.ఆర్ దత్తు, ముఖ్య సలహాదారు బొజ్జ రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి చీరాల వేలంలో కాలనీ వాసులు పెద్ద ఎత్తున హాజరై వేలం లో పాల్గొన్నారు. అనంతరం శోభాయాత్రను ప్రారంభించారు.

'కాళేశ్వరం అవినీతి, అక్రమలపై సుప్రీంకోర్టు

విచారణ చేపట్టాలి

- సీఎం కేసీఆర్ అక్రమాస్తులను జాతీయం చేయాలి
- దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్ల రూపాయల అవినీతి, అక్రమలపై ప్రజాధనం వృధాపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో వెంటనే విచారణ చేపట్టాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ డిమాండ్ చేశారు.గురువారం హిమాయత్ నగర్ లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల రూపాయలు అవినీతి, మేడిగడ్డ బ్రిడ్జి విఫలం కావడానికి కారణం అయిన రాష్ట్ర సీఎం కేసీఆర్, ఇరిగేషన్ మంత్రి, ప్రభుత్వ కార్యదర్శులు, ఇంజనీర్లు, ఎల్ టి కంపెనీ కాంట్రాక్టర్లపై కేసులు నమోదు చేసి, వారిని అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ అక్రమాస్తులను



జాతీయం చేయటానికి భారత రాష్ట్రపతి, సుప్రీంకోర్టులు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.రూ.17 వేల కోట్ల మిగుల బడ్జెట్ తో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే రూ.6 లక్షల కోట్లు అప్పు చేశారని, రాష్ట్ర ఖజానాను కేసీఆర్ కుటుంబం దోచుకుతిందని ఆరోపించారు. తెలంగాణలో ప్రజా రాజకీయాలు, ఎన్నికలను ఖరీదైన వ్యాపారంగా మార్చివేసిన ద్రోహులను వ్యతిరేకించాలని పౌర సమాజానికి సూచించారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వేదవృత్, ప్రధాన కార్యదర్శి బీరం సతీష్ కుమార్, అధికార ప్రతినిధి దేవునూరి శ్రీనివాస్, మేడ్చల్, మల్కాజ్ గిరి జిల్లా శాఖ అధ్యక్షులు ఎండి.హుస్సేన్ పాల్గొన్నారు.

స్కూల్ బస్సు ఢీకొని క్లీనర్ జ్యోతి మృతి

చేసేందుకు వెళ్తున్న తరుణంలో అదే స్కూల్ కి చెందిన టీఎస్ 08 యూఏ 0276 వాహనం ఢీ కొన డంతో జ్యోతి తలకు గాయమయ్యింది. ముక్కు,చెవిలో నుంచి రక్తస్రావంకాగా ప్రాణాలు కోల్పోయింది. విషయాన్ని గమనించిన సహ ఉద్యోగలు రక్తములో పడిఉన్న జ్యోతిని హుటాహుటిన బోయినిపల్లి లో ఉన్న ప్రయివేట్ ఆస్పత్రికి తరచగా...పరీక్షలు నిర్వహించిన అనంతరం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.విషయం తెలిసిన జ్యోతి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

ఎమ్మార్పీఎస్ ఆగ్రహం :

పల్లవి స్కూల్ లో చోటుసుకున్న సంఘటనతో మృతురాలు పక్షాన ఎమ్మార్పీఎస్ నేతలు, స్థానికులు కలిసి యాజమాన్యంను నిలదీయగ పొంతన లేని సమాధానాలతో చల్లగా జారుకుంటే యాజమాన్యంకి వ్యతిరేకంగా సికింద్రాబాద్ కాంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ కిషన్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మృతిరాలి బంధువులు నినాదాలు చేశారు.

కార్ఖానా ఇన్‌స్పెక్టర్ వివరణ

బోయినిపల్లిలో పల్లవి మోడల్ హైస్కూల్‌లో పనిచేసే జ్యోతి అదే స్కూల్‌కి చెందిన బస్సు ఢీ కొట్టి చనిపోయిందన్న సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకున్న సీఐ విద్యాసాగర్ రెడ్డి, ఎస్సై లకన్ పంచనామా చేసి మృతదేహన్ని గాంధీ హాస్పిటల్ కి తరలించారు అలాగే ప్రమాదానికి కారకుడైన సంతోష్ గౌడ్ (38)ను అదుపులోకి తీసుకుని ఐపీసీ 304(ఏ) కింద కేసు నమోదు చేశారు.

పోలీస్ స్టేషన్‌లో స్కూల్ యాజమాన్యం హైడ్రమా

మృతిరాలు జ్యోతి కుటుంబానికి న్యాయం చేయడంలో స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తూ, స్టేషన్ లో 6 గంటలు పాటు కాలయాపన చేశారు. సికింద్రా బాద్ కాంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్నాయకులు,జ్యోతి కుటుంబ సభ్యులు మ్యానేజ్మెంట్ సమయం వృధా చేయడమే కాకుండా అసలు విషయాన్ని దాస్తున్నారనిను నీలదీయడం తో డ్రైవర్ సంతోష్ గౌడ్ హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ లేదని ఎల్ఆర్ పై విధులు నిర్వహిస్తున్నాడని, ఈ సంఘటన పై పూర్తి బాధ్యత స్కూల్ యాజమాన్యందే అంటు కిషన్ మాదిగ హెచ్చరించడంతో దిగివచ్చిన యాజమాన్యం"ఐదు లక్షలు" యిచ్చి చేతులు దుల్పుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. అలాగే ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అజిత్ కళ్యాణ్ మాట్లాడుతూ వాహనభీమా (ఇన్సూరెన్స్)లబ్ది మృతురాలి కుటుంబానికి అందించాలనిలేనిపక్షంలోకోర్టుమెట్లు ఎక్కెందుకు కూడా వెనకడమని స్పష్టం చేశారు.



ఎంపీ సంతోష్ కుమార్‌ను, పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మాజీ కార్పొరేటర్ మమత సంతోష్ గుప్తా దంపతులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.

నవతెలంగాణ -సుల్తాన్



టీజీవో రాష్ట్ర ట్రెజరర్ ఉప్పల్ ఆర్టీవో రవీందర్ కుమార్‌గౌడ్‌ని హైదరాబాద్ జిల్లా టీజీవో అధ్యక్షుడు మన్నేబోయిన కృష్ణ యాదవ్ లు కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

PUBLIC NOTICE

The Public in general is informed that my Client "**Korlepara Sai Nivas**" (earlier name) and "KORLEPARA SRI LAXMI SAI NIVASULU" (present name) are one and the same person.

At present all the records of my Client have his new name as "KORLEPARA SRI LAXMI SAI NIVASULU" only.

The correct name is "**KORLEPARA SRI LAXMI SAI NIVASULU, S/o Sri. KORLEPARA RAJAGOPAL.**

This is required by the concerned authorities to be published to inform the Public in general.

My client is executing this publication to submit before the concerned authorities of ICICI Bank, for the change of name.

Place: Hyderabad. Date: 19-10-2023.

A .K.DESAI Advocate
EWS-79 & 80, APIIC Colony, Kamalanagar, ECIL-Post, Hyderabad — 500062.
Ph: 9441102365, 9666871365

IN THE COURT OF THE DISTRICT CONSUMER COMMISSION-III AT:HYDERABAD
C.C.NO.153 /2023

Between :
Pegallapati Geetha Bhavani,
D/o. Pegallapati Sreenivasa Rao,
Aged about 30 years, Occupation: Private Employee,Flat No.107, Sawaryia Sadan,Opp.Bhakti Vedanta Hospital,Parikram Marg, Varindavan, Mathura,
Uttar Pradesh – 281121.
.... Petitioner/Complainant/DHR
AND
M/s. Agrim Towers Private Limited Rep. by its Director Sales, Mr. Anjan Kumar,Flat No.270F, Road No.10,Jubilee Hills, Hyderabad, Telangana 500033.
...... Respondent/ Opposite Party/JDR

Take notice that my client Pegallapati Geeta Bhavani filed a Consumer Complaint vide CC No.153/2023 against M/s. Agrim Towers Pvt. Ltd. in the Court of District Consumer Commission III at Nampally in which a Notice is sent to you through Registered Post with Ack.Due as per the District Consumer Commission III, at Nampally, Hyderabad as per the Orders as the same is returned unserved . Hence this Hon'ble Commission ordered for Paper Publication as the same is posted on 21-11-2023. Hence you are hereby ordered to appear before the above said Commission by 10:30 AM on 21-11-2023 without fail, lest the Consumer Commission may take any of the decision against you.

Place: Hyderabad
Date: 27-10-2023

(D. SHAILAJA)
Advocate
Flat No.210, Block-A, B.Sc. LL.B. Dollfine Estates Advocates High Court of Telangana Janapriyanagar, Miyapur, Hyderabad-49
Cell No: 9399333718/
Cell No: 9347037605

IN THE COURT OF THE HON'BLE AJCJ CUM VII AMM, R.R. DISTRICT, AT:HAYATNAGAR
O.S. NO. 246 OF 2020

BETWEEN:
Challa Surender Reddy
...Plaintiff.
AND
Gaddam Babaiah and others
... Defendants.

To
D2. Gaddam Sudhakar S/o Gaddam Babaiah Aged: about 41 years, Occ: Business R/o H.No.22-2-272, Noorkhan Bazar, Dabirpura,Hyderabad.
D3. Gaddam Prabhakar S/o Gaddam Babaiah Aged: about 37 years, Occ: Business R/o H.No.22-2-272, Noorkhan Bazar, Dabirpura,Hyderabad.
D7. Mrs.Anjum Fatima W/o M.A.Gaffar Aged: about 49 years, Occ: Household R/o H.No.20-4-501/7 Qilwat Himmatpura, Hyderabad-500001.

Take notice that the plaintiff has filed the above suit for Declaration of Title and to declare registered sale deeds as null and void and for consequential perpetual injunction against you and this Hon'ble Court was pleased to order for steps by way of paper publication for your appearance before the above court on 09.11.2023, at 10:30 AM either in person or through an authorized advocate and answer the claim of the plaintiff, failing which the above suit will be heard and decided as per material available on record..

//BY ORDER OF THE HON'BLE COURT//

J.VENKAT RAM REDDY
ADVOCATE
Flat No.301,Veenusvilla Apts,,
Srilaxminagar,LB Nagar,
Hyderabad -68
Mobile: 9849702358
Counsel for the Plaintiff

IN THE COURT OF THE HON'BLE AJCJ CUM VII AMM, R.R.DISTRICT, AT:HAYATNAGAR
O.S. NO. 245 OF 2020

BETWEEN:
Kosanam Venkat Reddy,
...Plaintiff.
AND
Gaddam Babaiah and others
... Defendants.

To
D1. Gaddam Babaiah S/o Late G.Jangalaiah @ Jangaiah Aged: about 66 years, Occ: Agriculture R/o H.No.22-2-272, Noorkhan Bazar, Dabirpura,Hyderabad.
D2. Gaddam Sudhakar S/o Gaddam Babaiah Aged: about 41 years, Occ: Business R/o H.No.22-2-272, Noorkhan Bazar, Dabirpura,Hyderabad.
D3. Gaddam Prabhakar S/o Gaddam Babaiah Aged: about 37 years, Occ: Business R/o H.No.22-2-272, Noorkhan Bazar, Dabirpura,Hyd.
D6. A.Krishna Reddy S/o A.Chandra Reddy Aged: about 60 years, Occ: Business R/o Quarter No.5, SBI Colony, Gandhinagar Hyderabad.
D7. Shaik Nayeemullah S/o Shaik Mastan Aged: about 59 years, Occ: BusinessR/o H.No.1-5-6/ 19, Zamistanpur, Musheerabad, Hyd.
D10. Smt. Thakur Padmini W/o Thakur Anand Kishore Singh Aged: about 48 years, Occ: Housewife R/o H.No.5-60, Plot No.25, Maruthinagar,GSI Post Thattiannaram Village, Hayatnagar Mandal, Ranga Reddy District.

Take notice that the plaintiff has filed the above suit for Declaration of Title and to declare registered sale deeds as null and void and for consequential perpetual injunction against you and this Hon'ble Court was pleased to order for steps by way of paper publication for your appearance before the above court on 09.11.2023, at 10:30 AM either in person or through an authorized advocate and answer the claim of the plaintiff, failing which the above suit will be heard and decided as per material available on record..

//BY ORDER OF THE HON'BLE COURT//

J.VENKAT RAM REDDY
ADVOCATE
Flat No.301,Veenusvilla Apts,,
Srilaxminagar,LB Nagar,
Hyderabad -68
Mobile: 9849702358
Counsel for the Plaintiff

IN THE COURT OF THE HON'BLE AJCJ CUM VII AMM, R.R. DISTRICT, AT:HAYATNAGAR
O.S. NO. 218 OF 2020

BETWEEN:
Koppula Madhusudan Reddy,
...Plaintiff.
AND
Gaddam Babaiah and others
... Defendants.

To
D1. Gaddam Babaiah S/o Late G.Jangalaiah @ Jangaiah
Aged: about 66 years, Occ: Agriculture
R/o H.No.22-2-272, Noorkhan Bazar, Dabirpura,Hyderabad.
D2. Gaddam Sudhakar S/o Gaddam Babaiah
Aged: about 41 years, Occ: Business
R/o H.No.22-2-272, Noorkhan Bazar, Dabirpura,Hyderabad.
D3. Gaddam Prabhakar S/o Gaddam Babaiah
Aged: about 37 years, Occ: Business
R/o H.No.22-2-272, Noorkhan Bazar, Dabirpura,Hyderabad.
D6. A.Krishna Reddy S/o A.Chandra Reddy
Aged: about 60 years, Occ: Business
R/o Quarter No.5, SBI Colony, Gandhinagar Hyderabad.

Take notice that the plaintiff has filed the above suit for Declaration of Title and to declare registered sale deeds as null and void and for consequential perpetual injunction against you and this Hon'ble Court was pleased to order for steps by way of paper publication for your appearance before the above court on 13.11.2023, at 10:30 AM either in person or through an authorized advocate and answer the claim of the plaintiff, failing which the above suit will be heard and decided as per material available on record..

//BY ORDER OF THE HON'BLE COURT//

J.VENKAT RAM REDDY
ADVOCATE
Flat No.301,Veenusvilla Apts,,
Srilaxminagar,LB Nagar,
Hyderabad -68
Mobile: 9849702358
Counsel for the Plaintiff

IN THE COURT OF THE HON'BLE AJCJ CUM VII AMM, R.R. DISTRICT, AT:HAYATNAGAR
O.S. NO. 246 OF 2020

BETWEEN:
Challa Surender Reddy
...Plaintiff.
AND
Gaddam Babaiah and others
... Defendants.

To
D2. Gaddam Sudhakar S/o Gaddam Babaiah Aged: about 41 years, Occ: Business R/o H.No.22-2-272, Noorkhan Bazar, Dabirpura,Hyderabad.
D3. Gaddam Prabhakar S/o Gaddam Babaiah Aged: about 37 years, Occ: Business R/o H.No.22-2-272, Noorkhan Bazar, Dabirpura,Hyderabad.
D7. Mrs.Anjum Fatima W/o M.A.Gaffar Aged: about 49 years, Occ: Household R/o H.No.20-4-501/7 Qilwat Himmatpura, Hyderabad-500001.

Take notice that the plaintiff has filed the above suit for Declaration of Title and to declare registered sale deeds as null and void and for consequential perpetual injunction against you and this Hon'ble Court was pleased to order for steps by way of paper publication for your appearance before the above court on 09.11.2023, at 10:30 AM either in person or through an authorized advocate and answer the claim of the plaintiff, failing which the above suit will be heard and decided as per material available on record..

//BY ORDER OF THE HON'BLE COURT//

J.VENKAT RAM REDDY
ADVOCATE
Flat No.301,Veenusvilla Apts,,
Srilaxminagar,LB Nagar,
Hyderabad -68
Mobile: 9849702358
Counsel for the Plaintiff

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | అక్టోబర్-27, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ గా శివ కుమార్



నవ తెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్ లాలపెట్ కు చెందిన శ్రీరామ్ శివకుమార్ హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ గా నియమితులయ్యారు. శ్రీరామ్ శివకుమార్ కు టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ శ్రీ మధు యాష్కి గౌడ్ నుండి నియామక పత్రం అందుకున్నారు.గతం శివకుమార్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం హైదరాబాద్ జేఏసీ గా పలు ఉద్యమాలు చేయడం తోపాటుగా తెలంగాణ ఉద్యమ సమయంలో హైదరాబాద్ నగరంలో ఉద్యమించారు.ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో రానున్న లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి కృషి చేస్తానని చెప్పారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం లో సోషల్ మీడియాలలో ఇతర ప్రచారం లో నూతన టెక్నాలజీని జోడించి అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడతానన్నారు.శివ కుమార్ ను పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు బీఆర్ఎస్ పభుత్వం తోనే సాధ్యం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యమని సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం బన్సీలాల్‌పేట డివిజన్ లోని గొల్ల కొమరయ్య కాలనీ, గాంధీ నగర్, బర్కల్ బస్తీ, రామస్వామి కాంపౌండ్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గాంధీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. నాయకులు, కార్యకర్తలు డప్పు చప్పుళ్ళతో ఘన స్వాగతం పలికారు. ప్రచారం సందర్భంగా ఆయనకు ఇంటింట మహిళలు మంగళ హారతులు పట్టి, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్ పేట డివిజన్ లోని బండ మైసమ్మ నగర్, పొట్టి శ్రీరాములు నగర్, సీసీనగర్ తదితర ప్రాంతాలలో నూతన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిన విషయాన్ని వివరించారు. తాను నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ అన్ని సమస్యలను పరిష్కరిస్తూ వస్తున్నానని చెప్పారు. ఎవరు ఊహించని స్థాయిలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించిన విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందేనని అన్నారు. జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

రామస్వామి కాంపౌండ్ వాసులకు మంత్రి భరోసా

మీరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్నిటికి నేను మీకు అండగా ఉంటూ వచ్చానని, ఇక ముందు కూడా ఉంటానని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ రామస్వామి కాంపౌండ్ లో నివసిస్తున్న బస్తీవాసులకు భరోసా ఇచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడే నివసిస్తున్న మీరు ధైర్యంగా ఉండాలని అన్నారు. మీకు ఏ అవసరమొచ్చినా నేను ముందుటా అని చెప్పారు. మంత్రి వెంట కార్పొరేటర్ హేమలత, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, నాయకులు ప్రేమ్, అరుణ్ గౌడ్, ఏసూరి మహేష్, లక్ష్మీపతి, అబ్బాస్, రజాక్, ఫహీం, కృష్ణ, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

బన్సీలాల్ పేట డివిజన్‌లోని గాంధీ నగర్‌కు చెందిన పలువురు బీజేపీ పార్టీకి రాజీనామా చేసి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గాంధీ నగర్ లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం వీరికి మంత్రి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, రాదేశ్యామ్, కాలనీకి చెందిన ప్రదీప్, రవి కుమార్, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

టికెట్ కేటాయించడంలో జాప్యం చేస్తున్న పార్టీలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గానికి బీజేపీ-కాంగ్రెస్ పార్టీలో ఇంకా అభ్యర్థులను ఖరారు చేయకపోవడం తో టికెట్ ఆశిస్తున్న ఆశావాదులు ఆందోళన చెందుతున్నారు.బీఆర్ఎస్ ముందుగానే అభ్యర్థి లాస్య నందిత ను ప్రకటించడంతో ఆమె ప్రచారంలో దూసుకుపోతున్నారు కానీ బిజెపి పార్టీ ఇంకా అభ్యర్థులను ప్రకటించకపోవడంతో రోజుకో ఆశవాదులు పుట్టుకొస్తున్నారు. ఎవరికి వారే అభ్యర్థుల తలచుకుంటూ పాదయాత్ర చేసుకుంటున్నారు బిజెపిలో సుమారు 12 మంది వరకు ఆశావాజులు టికెట్ ఆశిస్తున్నారు. కొందరు మొదటినుంచి ఉన్న నాయకులు కార్యకర్తలు అయితే మరికొందరు ఇప్పుడిప్పుడే బయటకు వచ్చి ఆశిస్తున్నట్టు ప్రచారాలు చేసుకుంటున్నారు. అదే విధంగా కాంగ్రెస్ లో కూడా డజన్కు పైగా ఆశవాదులు టికెట్ ఆశిస్తున్నారు. సీనియర్ నాయకులతో పాటు ఇతర పార్టీల నుండి వలస వచ్చిన నాయకులు కూడా కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నారు. గతంలో ఇతర పార్టీల నుండి వచ్చి ఎన్నికలు రావడంతో ఆ పార్టీల వారికి టికెట్ నిరాకరించడంతో కాంగ్రెస్ పార్టీలో చేరి టికెట్ ఆశిస్తున్న వారు కొందరు ఉన్నారు. అయితే పార్టీ అధిష్టానం ఇప్పటివరకు అభ్యర్థులను ప్రకటించకపోవడంతో ఒక పక్కన నామినేషన్‌కి సమయం కూడా ముం చుకొస్తానంటే ఆశావాజులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటివరకు బిజెపి అభ్యర్థిని కూడా పార్టీ ప్రకటించకపోవడంతో కంటోన్మెంట్ బిజెపి ఏ విధంగా కైవసం చేసుకోగలదన్న భావనతో కూడా కొందరు కార్యకర్తలు ఉన్నారు కాంగ్రెస్ పార్టీలో అయితే గతంలో పార్టీకి దూరంగా ఉండి ఎన్నికలను షెడ్యూల్ ఖరారు కావడంతో టికెట్ ఆశిస్తున్న వారు కూడా లేకపోలేదు ఏదేమైనాప్పటికీ కాంగ్రెస్ బిజెపి పార్టీల అధిష్టానం వర్గం టికెట్లు కేటాయించడం జాప్సన్ చేయిస్తుండడంతో ఆ పార్టీలకే నష్టం వస్తుందని ఆశవాదులు విచారిస్తున్నారు.

సైబరాబాద్ సీపీని కలిసిన కార్పొరేటర్..

నవ తెలంగాణ - బంజారా హిల్స్...

సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర తండ్రి,మాజీ పోలీసు అధికారి ముత్యాల బెంజమిన్ రంజిత్ బుధవారం కన్నుమూశారు వారి అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని,జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్,గురువారం సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్రనూ కలిసి కుటుంబ



సభ్యులకు తన ప్రగాఢ సానుభూ తినితెలియజేశారు.

ఈ నెల 28 నుండి 30 వరకు టీఎస్‌సెట్ 2023కు సర్వం సిద్ధం

- ముమ్మరంగా ఏర్పాట్లు

నవ తెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 8వ, టీఎస్‌సెట్ ను ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించాటానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టీఎస్ సెట్ మెంబర్ సేకరేటరీ ప్రో.సి.మురళీ కృష్ణ ఒక ప్రకటనలో చెప్పారు. మొత్తం 29 సబ్జెక్టులాలో నిర్వహించనున్న పరీక్షలో 40838 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు.మొత్తం 43 పరీక్ష కేంద్రాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ, కర్నూల్ లాలో ఒకొక్క సెంటర్ లో తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ లో 15, అదిలాబాద్ 01, కరీంనగర్ 07, ఖమ్మం లో 04, మహబూబ్ నగర్ లో 02, నల్గొండ 01, నిజామాబాద్ 01, వరంగల్ 07 సెంటర్స్ లాలో పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. రోజు రెండు షిఫ్ట్స్ లాలో పరీక్షలు నిర్వహించనున్నట్లు ఉదయం 9గం, 12గం, వరకు, మధ్యాహ్నం 2గం, 5గంటల వరకు పరీక్షల సమయం అని అభ్యర్థులు రెండు గంటల ముందే వారి వారి సెంటర్స్ కు చేరుకోవాలని సూచించారు. ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించమని, ఇప్పటికే ఈనెల 20 నుండి హల్ టిక్కెట్స్ డౌన్లోడ్ పక్రియ నడుస్తోందన్నారు. ఇక నూతనంగా పరీక్ష సమయంలో మూడు గంటల పాటుగా పేపర్-1 అండ్ 2 అందుబాటులో ఉంటాయని చెప్పారు.గత మార్చిలో

ఈ నెల 31న,ఓయూ 83 స్నాతకోత్సవం, ఏర్పాట్లు పూర్తి



- ఓయూ వీసీ ప్రో.రవీందర్,
- 979 మందికి పీహెచ్డీ పట్టాల ప్రదానం,
- ఓయూ పూర్వ విద్యార్థి పద్మశ్రీ శాంతన్
- నారాయణ్‌కు ఓయూ గౌరవ డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం 83వ ,స్నాతకోత్సవాన్ని ఈ నెల 31న, ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్నట్లు ఓయూ వీసీ ప్రొ.రవీందర్ చెప్పారు. బుధవారం ఓయూ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రిజిస్ట్రార్ ప్రో.పి.లక్ష్మి నారాయణ, కంట్రోలర్ ప్రో.రాములు, పీఆర్ఓ ప్రొ.ఫ్యాట్రిక్‌తో కలసి అయిన మాట్లాడుతూ 83వ, స్నాతకోత్సవంలో 12 ఫ్యాకల్టీ పరిధిలో 1325 మంది విద్యార్థిని విద్యార్థులకు గతంలో ఎన్నడు లేనంత రికార్డు స్థాయిలో పీహెచ్డీ పట్టాలు ప్రదానం చేస్తున్నట్లు, దీనిలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్తలు, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, వివిధ రంగాల్లో నిపుణులు ఉన్నారని చెప్పారు.57 మందికి గోల్డ్ మెడల్స్ అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డా.తమిళసై సౌందరరాజన్,ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించనున్నట్లు చెప్పారు స్నాతకోత్సవానికి హాజరయ్యే ప్రతీ విద్యార్థికి ఎంట్రీ పాస్ తప్పని సరి అని తెలుపారు.వరుసగా మూడవ సారి డాక్టరేట్స్ ప్రదానం చేయడం 106 సంవత్సరాల ఓయూ చరిత్రలో ఎప్పుడు లేదన్నారు.ఇకపై ప్రతి సంవత్సరం స్నాతకోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఓయూ ప్రిన్సిపాల్స్, డీన్స్, డైరెక్టర్స్ , పాల్గొన్నారు.

ప్రచారం విజయవంతం చేయండి.. కురెల్లి.నాగరాజు గౌడ్



నవ తెలంగాణ, ఓయూ:-

నేటి ఉదయం తార్నాక డివిజన్ పరిధిలో నేడు మనికేశ్వరి నగర్ నుండి ప్రారంభం కానున్న డిప్యూటీ స్పీకర్ తిగుళ్ల.పద్మారావు పాదయాత్ర ను విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ యూత్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కురెల్లి.నాగరాజు గౌడ్ ఒక ప్రకటన లో కోరారు.పద్మారావు చొరవ తో సికింద్రాబాద్ అభివృద్ధి చెందినట్లు అనేక సంక్షేమ పథకాలు స్థానికులకు ఎక్కువ సంఖ్యలో మంజూరు చేయించిన ఘనత పద్మారావు దే అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉండే నేత అని అభివృద్ధికి ప్రధాత అని అన్ని వర్గాలను చెరదీసి అక్కున చేర్చుకున్న నేత పద్మారావు అన్నారు.

కురుమలకు సీట్లు కేటాయించే పార్టీకే తమ మద్దతు'

- **అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి**
- **రూ.10 వేల కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**
- **తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం**



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్ర జనాభాలో దాదాపు 40 లక్షల జ నాభా ఉన్న కురుమలకు అన్ని రాజకీయ పార్టీ లు పది సీట్లు కేటాయించాలని, కేటాయించే పార్టీకే తమ మద్దతు ఉంటుందని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం నాయ కులు అన్ని రా జకీయ పార్టీల అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కు రుమ సంఘం నాయకులు దొడ్డి శ్రీనాథ్ కురు మ, మాదారపు కృష్ణ కురుమ మాట్లాడుతూ కురుమలకు రూ.10 వేల కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, కురుమలకు గొర్లు, బర్లు కాదని, ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పార్టీ ఒక స ్టు కురుమలకు కేటాయించకపోవడం దారు ణమన్నారు.పెండింగ్‌లో ఉన్న గోషా మహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీటును బేజిని శ్రీనివాస్‌కు కేటాయిం చాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కేటాయించిన రెండు సీట్లు సరిపోవని, ఇంకో రెండు సీట్లు కలిపి మొత్తం నాలుగు సీట్లు కేటాయించాలని కోరారు తమ న్యాయ మైన డిమాండ్లను అన్ని రాజకీయ పార్టీలు వచ్చే ఎన్నికల్లో వారి పార్టీ మేనిఫెస్టోలో పొం దుపరిచి కురుమల అభ్యున్నతికి పాటు పడా లని కోరారు.ఈ సమావేశంలో బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, కురుమ సంఘం నాయకులు చీలంపల్లి పెంటప్ప, సురేష్, కాంతా అర్జున్ కుమార్, అశోక్, గొరిగ నరసింహ, విజయానంద్, పాల్గొన్నారు.

రాజకీయ ప్రాబల్యంతో బెదిరింపులు



- **చంద్రశేఖర్ వేగి...**

నవ తెలంగాణ - బంజారా హిల్స్...

తెలంగాణా శాసనమండళి సభ్యులు చల్లా వెంకట్రామిరెడ్డి ద్వారా వేధింపులకు గురవుతున్నామని గోల్డ్ ఫిష్ అధినేత చంద్రశేఖర్ వేగి ఆవేదన వ్యక్తం చేశారు.చల్లా వెంకట్రామి రెడ్డికి తోడుగా మరో అధికార పార్టీ శాసనసభ్యుడు బీరం హర్షవర్ధన్ రెడ్డితో కలసి తమపై తప్పుడు కేసులు బనాయిస్తూ ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు.స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా తమపై తప్పుడు కేసులు పెట్టి భయపెట్టడమే కాకుండా చివరకు %ూణ% యాక్ట్ కూడా ప్రయోగించామని వారు చెప్పారనీ ఇది నిజం కాదని తెలిసి చల్లా వెంకట్రామి రెడ్డి ఒక మీడియా సమావేశంలో చేసిన పలు ఆరోపణలకు కంపెనీ తరపున మేనేజింగ్ డైరెక్టర్,గోల్డ్ ఫిష్ అబోడ్ ప్రయివేట్ లిమిటెడ్ చంద్రశేఖర్ వేగి గురువారం బంజారా హిల్స్ తాజ్ డెక్కన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు...సంబంధిత డాక్యుమెంట్లను ప్రజాల సమక్షంలో చూపిస్తూ సవివరమైన నోట్ ద్వారా అన్ని అంశాలకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ (నోట్) మీడియా ప్రతినిధులకు అందజేస్తూ తప్పుడు సమాచారాం మరియు అర్థ సత్యాలతో ఎలా కంపెనీ మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారో వివరించారు.నిజాన్ని ఎదుర్కోలేక చల్లా వెంకట్రామి రెడ్డి తమను మోసగాళ్లగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చల్లా వెంకట్రామి రెడ్డి ఎత్తులకు తాము బయపడేది లేదని వాటిని చట్ట బద్ధంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.తమపై వీరు చేస్తున్న అరాచకాలకు తలొగ్గే ప్రసక్తి లేదని న్యాయవ్యవస్థ మీద పూర్తి నమ్మకం ఉందని,తగిన న్యాయం దక్కుతుందని భావిస్తున్నట్లు తెలిపారు.

సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందాయి



- **మేయర్ గద్వాల్...**

నవ తెలంగాణ బంజారా హిల్స్...

సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందించమని వాటిని అందుకున్న లబ్దిదారులకు సందేశాన్ని అందించి మళ్లీ ఎమ్మెల్యే దానం నాగేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని నగర మేయర్ బంజారాహిల్స్ కార్పొరేటర్ గద్వాల విజయలక్ష్మి పిలుపునిచ్చారు.గురువారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో మేయర్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే దానం నాగేందర్ భేటీ అయ్యారు. ఈ సారి కూడా ఖైరతాబాద్లో బీ ఆర్ స్ పార్టీ అభ్యర్థి నాగేందర్నీ భారీ మెజారిటీ గెలిపించాలని మేయర్ తన క్యాడర్కి పిలుపు నిచ్చారు.ప్రతి ఇంటికి మన సంక్షేమ పథకాలు అమలు అయ్యాయనీ మళ్లీ బీ ఆర్ స్ పార్టీ అధికారంలోకి వస్తుందని కేసిఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని వారు తెలిపారు.

మేనిఫెస్టోలో ఉన్న లేకున్నా ప్రజాసంక్షేమమే తమ పార్టీ లక్ష్యం...



- **కార్పొరేటర్...**

నవ తెలంగాణ- బంజారా హిల్స్...

మేనిఫెస్టోలో ఉన్నా లేకున్నా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ పార్టీ పనిచేస్తుందని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ అన్నారు.గురువారం డివిజన్ పరిధిలో ఆమె డోర్ టూ డోర్ క్యాంపైనింగ్ చేసిన ఆమె యం.యస్.మక్త 42, 43 బ్లాక్ పరిధిలో క్యాంపైనింగ్లో మేనిఫెస్టోలో ఉన్న వివిధ అంశాలను వివరిస్తూ ఈ ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్ మద్దతు ఇవ్వాలని సుస్థిరమైన అభివృద్ధి బిఆర్ఎస్తోనే సాధ్యమని ఆమె అన్నారు.అనంతరం మన తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోరే కె చంద్రశేఖర్ రావు రిలీజ్ చేసిన మేనిఫెస్టోని విడుదల చేయడంతో ప్రజలందరూ దీనికి సానుకూలంగా స్పందించారనీ ఆమె తెలిపారు.

విద్యార్థిని ఆదుకున్న యం ఎస్ ఎన్ రెడ్డి

నవ తెలంగాణ, ఓయూ:-

ఉస్మానియా విశ్వవిద్యాలయం సైన్సు కళాశాల కెమిస్ట్రీ విభాగం లో ద్వితీయ సంవత్సరం విద్యార్థిని లయశ్రీ అనారోగ్యంతో బాధపడుతున్నారు. సికింద్రాబాద్ లోని యశోద ఆస్పత్రిలో ఐసియు లో చికిత్స పొందుతున్న విషయాన్ని కెమిస్ట్రీ విభాగం బిఓఎస్ ప్రో.ఉమేష్ ద్వారా తెలుసుకున్న విభాగం పూర్వ విద్యార్థి యం ఎస్ ఎన్ రెడ్డి ల్యాబ్స్ చైర్మన్ యం ఎస్ ఎన్ రెడ్డి సదరు విద్యార్థినికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అయిన సేవానిరతిని విభాగం అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగులు అభినందించారు.విద్యార్థిని కుటుంభ సభ్యులు, అధ్యాపకులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.అయిన గతంలో విభాగం అభివృద్ధి కి తనవంతు సహకారాన్ని అందజేశారు.



Dr. MSN Reddy

పొలిటికల్ అడ్వర్టయిజ్‌మెంట్, పెయిడ్ న్యూస్‌పై ప్రత్యేక దష్టి సారించాలి

(మొదటిపేజీ తరువాయి)

జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో కంట్రోల్ రూం ఏర్పా టు చేసినట్లు అందులో ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారమయ్యే వార్తలను రికార్డు చేయడం జరుగుతుందన్నారు. రికార్డింగ్ చేసిన వాటిలో నిబంధనల మేరకు ప్రసంగాలు గాని, ఇతర నిబంధనలు వ్యతిరేఖంగా ఉన్న వార్తలను గుర్తించి అనుమానస్పద పెయిడ్ న్యూస్‌గా గుర్తించి సంబంధిత వ్యక్తులకు లేదా పార్టీలకు గాని నోటీసులు జారీ చేయాలన్నారు. నోటీసులు జారీ చేసిన వివరాలు ఎన్నికల కమిషన్‌కు వారం వారం పంపించాలని మెంబర్ సెక్రటరీగా ఉన్న జీహెచ్ఎంసీ సీ.పీ.ఆర్.ఓను ఆదేశించారు. అదే విధంగా ప్రింట్ మీడియాలో అనుమతి లేకుండా వచ్చే రాజకీయ ప్రకటనలు, పెయిడ్ న్యూసెరిశీలించాలన్నారు. ప్రధాన పత్రికలతోపాటు నియోజక వర్గాల వారీగా పత్రికలు, ఆన్ లైన్లో వచ్చే న్యూస్ పేపర్‌లను కూడా పరిశీలన చేయాలన్నారు. అందుకు కావల్సిన సిబ్బందిని కూడా చేసుకోవాలని సీ.పీ.ఆర్వోను ఆదేశించారు. సోషల్ మీడియా పరిశీలనకు ప్రత్యేకంగా ఒక ఎక్స్పర్ట్‌ను నియమించుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సందర్భంలో పోటీలో ఉన్న అభ్యర్థులు ముందస్తుగా అనుమతి తీసుకోవాలని సూచించారు. జీహెచ్ఎంసీ హెడ్ఆఫీస్ సీ.పీ.ఆర్.ఓ సెక్షన్‌లో అనుమతి తీసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసిన 24 గంటలలో అనుమతి ఇస్తారని తెలిపారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా ప్రకటనలు, ఆడియో, విడియో డిస్ప్లే వాహనాలు ప్రకటనల కొరకు అనుమతులు తప్పని సారిగా తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు హైదరాబాద్ జిల్లా అడిషనల్ అధికారి మధుసూదన్, మెంబర్ పీఐబీ డిప్యూటీ డైరెక్టర్ మానస కష్ణకాంత్, ఐటి విభాగం డిప్యూటీ ఇంజనీర్ నర్సింగ్ రావు, సీనియర్ రిపోర్టర్, మెంబర్ సెక్రెటరీ సీపీఆర్వో మహమ్మద్ ఆలీ ముర్తుజా తదితరులు పాల్గొన్నారు

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

శుక్రవారం | అక్టోబర్ 27, 2023 | www.navatelangana.com

యువకున్ని అభినందించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కూకట్‌పల్లి

జాతీయస్థాయి 90 కేజీల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో మూసాపేట యువకుడికి ద్వితీయ స్థానం లభించింది. అక్టోబర్ 12 నుండి 15 మధ్య బెంగళూరులో, జాతీయ స్థాయిలో వెయిట్ లిఫ్టింగ్ 90 కేజీల విభాగం పోటీల్లో, మూసాపేటకు చెందిన ప్రదీప్ యాదవ్‌కి జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి లభించింది. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ 21 రాష్ట్రాల్లో నుండి వచ్చిన యువకులలో నుండి ప్రదీప్ యాదవ్ ద్వితీయ బహుమతి పొందడం చాలా సంతోషకరమన్నారు. భవిష్యత్తులో మరింతగా రాణించి అంతర్జాతీయ స్థాయిలో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని కోరుతూ.. తనని అభినందిస్తున్నానని తెలిపారు.

మహిళా నాయకురాళ్లతో సమావేశమైన కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో, బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాళ్లు, ముఖ్య మహిళా కార్యకర్తలతో సమావేశమై రానున్న ఎన్నికల కార్యాచరణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీని ముచ్చటగా మూడోసారి గెలిపించుకోవడానికి అందరం కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కోసం ఇప్పటివరకు మీరందరు ఎంతో కష్టపడ్డారని, ఇకముందు కూడా సీఎం కేసీఆర్ అమలు చేసిన ఎన్నో సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ప్రజలలోకి తీసుకువెళ్లి వారికి వివరించే బాధ్యత కూడా కార్యకర్తలు తీసుకోవాలని అన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యే గాంధీ తోడ్పాటుతో ఆల్విన్ కాలనీ డివిజన్‌లో వంద కోట్లకు పైన నిధులతో రహదారులు, డ్రయినేజీలు, త్రాగునీరు, వరద కాలువలు, కమ్యూనిటీ హాళ్లు వంటి విస్తృతమైన మౌలిక వసతులు కల్పించుకునట్లు గుర్తుచేశారు. ఆల్విన్ కాలనీ డివిజన్ మహిళలు బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటారని అన్నారు. ఇకముందు కూడా ఇలాగే పనిచేసి శేరిలింగంపల్లి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆరేకపూడి గాంధీ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గాంధీ విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, పాండుగౌడ్, పోశెట్టిగౌడ్, మహిళా నాయకురాళ్లు రాజ్యలక్ష్మి, మధులత, స్వరూపా, లావణ్య, మంజుల తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళలు



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ సభ్యులు డా.సత్యం శ్రీరంగం కార్యాలయంలో గురువారం మహిళా బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొన్నం అంజలి గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సత్యం శ్రీరంగం, పుష్పా రెడ్డి శాలువా కప్పి పార్టీలోకి ఆమెను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు జ్యోతి, ఏ బ్లాక్ అధ్యక్షురాలు రమాదేవి, కూకట్‌పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, బాలానగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు రేణుక, బోయిన్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు విజయ లక్ష్మి, బేగంపేట్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు రాధ, ఫతేనగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు జ్యోతి, అల్లాపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు భారతమ్మ, మూసాపేట్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు జోజమ్మ, బాలాజీ నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు మారుతీ, కేపీహెచ్ బీ డివిజన్ మహిళా అధ్యక్షురాలు రజిత పాల్గొన్నారు.

ఔర్ ఏక్ దక్కా కృష్ణరావు హ్యాట్రిక్ పక్కా



- **కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ**

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ..కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఏ.వి.బిపురం కాలనీలో ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి,అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావును ముచ్చటగా మూడోసారి గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాసుదేవరావు, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, బొట్టు విష్ణు, కాలనీ అధ్యక్షుడు ధారాసింగ్, బస్తీ కమిటి అధ్యక్షుడు రమణ పాల్గొన్నారు.

భూకబ్జాలు దాడులకు తీసుకెళ్లడం దురదృష్టకరం

- **సీపీఐనియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



ఓ టీవీ లైవ్ చర్చ సందర్భంగా జరిగిన సంఘటన బుధవారం యావత్తు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ దుస్థితి తెలియాయచేస్తుందని దానికి కారణమైన భూకబ్జాలు, భూకబ్జాదారులు పరోక్షంగా చర్యలు తీసుకోకుండా ఉన్న రెవెన్యూ అధికారులు మాత్రం కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారని, నాయకులకు మాత్రం చెడ్డ పేరు తీసుకువచ్చిందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ గురువారం పత్రిక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉచితంగా స్థలాలను పంచితే నాటి కాంగ్రెస్, నేటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో కబ్జాదారులు వాళ్ళ సొంత జాగీర్ భూమి అయ్యినట్లు పేద ప్రజల వద్ద లక్షల రూపాయలు తీసుకొని ప్రభుత్వ భూములను అమ్మేస్తున్నారన్నారు. ఈ విషయం పై గత సంవత్సర కాలంగా సీపీఐ పోరాటం చేస్తూనే ఉందని తెలిపారు. కానీ ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్లే నేడు వందల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయ్యి నేడు నువ్వు కబ్జాకోరు అంటే నువ్వు కబ్జాకోరు అంటూ వ్యక్తిగత దూషణలు, దాడులు జరగడాన్ని చూస్తుంటే కబ్జాల వల్ల రానున్న రోజుల్లో ఇంకెంత హింస చోటుచేసుకుంటుందోనని అన్నారు. ఇది కేవలం ఇరు పార్టీల నాయకుల మధ్య జరిగిన గోడవగా భావించకుండా రానున్న రోజుల్లో ఎవరెవరికి ఇందులో భాగస్వామ్యం ఉందొ వారి మధ్యలో ఘర్షణలు జరిగే ప్రమాదం ఉందని ప్రభుత్వాన్నీ హెచ్చరించారు. గతంలో విలేకరుల పై, అధికారుల పై కబ్జాదారులు దాడి చేస్తే పట్టించుకోకుండా ఉండటం నేడు కబ్జాదారులు మరింత రెచ్చిపోయి రాజకీయ పార్టీల నాయకుల మధ్య గొడవలు సృష్టించే వరకు వెళ్లిందని అధికారులు మాకు ఈ గొడవతో సంబంధం లేదు అని కూర్చోకుండా కబ్జాలు ఆపి కబ్జాదారుల పై చర్యలు తీసుకోవాలని సూచించారు.

కాంగ్రెస్ నేతల మోసపూరిత మాటలు నమ్మొద్దు

- **ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

నవతెలంగాణ-బాలానగర్



కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ బోయినపల్లిలోని కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేండ్ల కాలంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీకి అభ్యర్థులే లేరని అందుకనే ఎన్నో ఏండ్లుగా స్థానికంగా ఉండే నేతలను కాదని టూరిస్టులను తీసుకువచ్చి అభ్యర్థులుగా నిలబెడుతు న్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెడుతున్నారని తెలిపారు. ఇప్పటివరకు పరిపాలించిన రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ఎందుకు రూ.4000ల పింఛన్ ఇవ్వలేదని, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. అభివృద్ధికి అడ్డుకట్ట వేయడంలో మొదటి స్థానం కాంగ్రెస్ పార్టీదే అన్నారు. పొరపాటున కాంగ్రెస్, బీజేపీ పార్టీ మాట లు నమ్మి వారికి అధికారం కట్టబెడితే తిరిగి అధోగతి పాలవుతామని, జరిగిన అభివృద్ధిని ప్రజలందరికీ తెలిపే బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని సూచించారు. నేడు హైదరాబాద్ మహానగరం పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందని దీనిని దేశవ్యాప్తంగా గమనిస్తున్నారని, అందుకనే ప్రపంచంలో ఉన్న అతిపెద్ద కంపెనీలు నేడు హైదరాబాదులో స్థాపిస్తున్నాయని అన్నారు. అందుకనే శాంతిభద్రతల విషయంలో కూడా ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు చేపట్టి ఈ పదేండ్ల కాలంలో ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జీవిస్తున్నామన్నారు. ప్రజలు ఆశీర్వదించి మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన సాధ్యం : కొలన్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట/కుత్బుల్లాపూర్

కాంగ్రెస్ పాలనలోనే సుస్థిర పాలన సాధ్యమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొలను హన్మంత్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి గురుమూర్తి నగర్, గాంధీ నగర్, గిరినగర్‌కు చెందిన బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూయ్యాని శివ కుమార్ (పెరికె) ఆధ్వర్యంలో అజర్, మొహమ్మద్, ఆరిఫ్ వారి మిత్ర బృందంతో, జీడిమెట్ల డివిజన్ అయోధ్య, ప్రసూన నగర్, జయరాం నగర్, లక్ష్మి నగర్ వాసులు పద్మారెడ్డి లక్ష్మి వారి మిత్ర బృందంతో ఆయా పార్టీలనుండి సుమారు 400 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు వేసి కొలను హనుమంత్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలోకి వస్తే అమలు చేయనున్న ఆరు గ్యారెంటీలకు టీపీసీసీ చీఫ్ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులైన కాంగ్రెస్‌లో చేరడం శుభ సూచికమన్నారు. తొమ్మిదేండ్ల పాటు అవినీతి పాలకుల చేష్టలకు రాష్ట్ర ప్రజలు పూర్తిగా విసిగిపో యారని తెలంగాణతో పాటు దేశంలోనూ కాంగ్రెస్ పాలనే రాబోతోం దని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలు, హామీలకు అన్ని వర్గాల ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నా రు. పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రజలు పూర్తిస్థాయిలో విశ్వసిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శుక్రవారం | అక్టోబర్ 27, 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందజేసిన బస్తీవాసులు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ కాలనీ, బస్తీలకు చెందిన సంక్షేమ సంఘం సభ్యులు గురువారం ఎమ్మెల్యే కె .పి.వివేకానంద్‌ని వారి నివాసం వద్ద కార్యాలయంలో కలిశారు. అనంతరం తమ కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించినందుకు అలాగే అర్హులైన తమ కాలనీ బస్తీ వాసులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని,వివిధ శుభకార్యాలకు రావలసిందిగా ఎమ్మెల్యేకి వినతి పత్రాలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

మల్కాజిగిరిలో బీఆర్ఎస్‌ను గెలిపించండి



- కార్పొరేటర్ శాంతి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బీఆర్ఎస్ మల్కాజిగిరి అసెంబ్లీ అభ్యర్థి మర్రిరాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ.. గురువారం అల్వాల్‌లో స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. అల్వాల్ డివిజన్ రాజీవ్ వీకర్ సెక్షన్‌లో ఆమె గడప గడపకు తిరుగుతూ బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మేనిఫెస్టో బ్రోచర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...సీఎం కేసీఆర్ నాయకత్వంలో మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధి జరిగిందన్నారు. మరింత అభివృద్ధి చెందాలంటే మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపించి మర్రిరాజశేఖర్ రెడ్డిని ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపి, సీఎం కేసీఆర్‌కు బహుమతి ఇద్దామన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గుర్తించి 'కారు' గుర్తుకు ఓటు వేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, శ్రీనివాస్, అఫ్జల్, ప్రేమ్ కుమార్, సుభాష్, నిర్మలరెడ్డి, వీణ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం



- కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

వేల కోట్ల రూపాయాలతో కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలోని ధర్మారెడ్డి కాలనీలో కార్పొరేటర్ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి తిరుగుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుల ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పదేండ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే సహకారంతో కూకట్‌పల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. కేపీహెచ్‌బీ డివిజన్‌లోని ఎటువంటి లోటు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చారన్నారు. ఓపెన్ జిమ్‌లు, మహిళలకు శిక్షణ తరగతులు అందించి వారి ఉపాధికి మార్గం చూపించిన ఘనత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, సురేష్ రెడ్డి, కట్టా నర్సింగరావు, నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, ధర్మారెడ్డి ఫేస్ 1 కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

10వ వార్షికోత్సవంకు కె.ఎం.ప్రతాప్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ 130 నగర్ డివిజన్ పరిధిలోని,సుభాష్ నగర్‌లో, ఆయి మాత మందిరం దగ్గర నిర్వహిస్తున్న గజలక్ష్మి పూజ పదవ వార్షికోత్సవ ఉత్సవాలకు, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కె.యం.ప్రతాప్‌ని, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ ని ఒడిశా సర్వోజనిన గజలక్ష్మి పూజ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఒడిశా సర్వోజనిన గజలక్ష్మి పూజా కమిటీ అధ్యక్షులు అనిరుధ్, తపన్, సమీర్, నిమ్మయ్, తపీ, ఆనంద్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నియోజకవర్గానికి 9 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు





- మూడు షిఫ్ట్‌ల్లో విధులు
- 24గంటలపాటు నిఘా

నవతెలంగాణ-సిటీబ్యూరో

కొందరు రాజకీయ నాయకులు, వ్యాపారులు, హవాలాదారులు పోలీసుల కండ్లుగప్పి రాత్రికిరాత్రి డబ్బులను చేరాల్సిన చోటుకి చేరుస్తున్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో నగరంలో అటు పోలీసులు, ఇటు ఫ్లయింగ్ స్క్వాడ్స్ తనిఖీలను ముమ్మరం చేశారు. దాంతో ప్రతిరోజు ఏదోచోట లక్షల్లో డబ్బులు, విలువైన వస్తువులు పట్టుబడుతోంది. ఈ క్రమంలో అధికారులు ప్రతి నియోజకవర్గానికి 9 ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ ఏర్పాటు చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లో ఒక సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్, సీనియర్ పోలీస్ ఆఫీసర్, వీడియో గ్రాఫర్, ఆర్మ్ పోలీస్ పర్సనల్ (సీ.ఏ.ఎస్.ఎఫ్, ఆర్.పీ..ఎఫ్), ఏ.ఎస్.ఐ ఉన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ వాహనంలో సీ.సీ.టీ.వీ కెమెరాలున్నాయి. వాహనాలు చెక్ చేసిన సందర్భంలో కెమెరాలతో వీడియో తీస్తారు. మహిళల ఉన్న పక్షంలో మహిళ పోలీస్ సిబ్బంది అధికారులచే తనిఖీ చేస్తారు. ఫ్లయింగ్ స్క్వాడ్ వాహనానికి జీపీఎస్‌తోపాటు వెబ్ కెమెరా, వీడియో కెమెరా, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, జీ.పీ.ఆర్.ఎస్ నెట్ వర్క్, టార్చ్ లైట్‌ను ఏర్పాటు చేశారు. మూడు షిఫ్ట్‌లలో 8 గంటల పాటు పనిచేస్తాయి. ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఒక షిఫ్ట్, మధ్యాహ్నం 2 గంటల వరకు రాత్రి 10 గంటల వరకు ఒక షిఫ్ట్, రాత్రి 10 గంటల నుండి ఉదయం 8గంటల వరకు మరో షిఫ్ట్ మొత్తం మూడు షిఫ్ట్ లుగా 24 గంటల పాటు పనిచేస్తారు.

బాలానగర్ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం



- కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి నేతృత్వంలో గురువారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపు కోసం ఎన్నికల ప్రచారాన్ని డివిజన్ పరిధిలో ప్రారంభించారు. ముందుగా ఫిరోజ్ గూడలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎమ్మె ల్యే కృష్ణారావు సూచనల మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలైన దళితబంధు, బీసీ, మైనార్టీ వర్గాలకు రూ.లక్ష సాయం, గృహలక్ష్మి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గత తొమ్మిదిన్నరేండ్లుగా తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారికి అవగాహన కల్పిస్తూ మూడోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే ప్రజలకు ఏం చేయబోతున్నామో కూలంకషంగా వివరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, స్థానికులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

పార్టీ మారే ప్రసక్తే లేదు : షహనాజ్ బేగం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తన అనుమతి లేకుండానే బలవంతంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పారు అని సూరారం129 డివిజన్ వార్డు మెంబర్ బీఆర్ఎస్ మహిళ నాయకురాలు షహనాజ్ బేగం అన్నారు. తను ససేమిరా ఆనందంతో ఫోటోలు, వీడియోలను కావాలని వైరల్ చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కే. పీ. వివేకానంద్ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయని ఈ అభివృద్ధిని ఇలాగే కొనసాగించాలంటే తిరిగి బీఆర్ఎస్ పార్టీని ప్రజలు గెలిపించాలని షహనాజ్ బేగం అన్నారు. తాను బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వచ్చిన వ్యాఖ్యలను ఖండిస్తూ, అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి తమ ఇంటికి వచ్చి కాంగ్రెస్ పార్టీలోకి చేరాలని ఆహ్వానిస్తూ కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పారని నేను వారి ఆహ్వానాన్ని తిరస్కరించినందుకు ఆ సమయంలో తీసిన ఫోటోలను, వీడియోను కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలని వైరల్ చేస్తున్నార న్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆధ్వర్యంలో ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులను అందాయని, తాను ఎమ్మెల్యే కేపీ వివేకానంద వెంటే నడుస్తూ అభివృద్ధిలో భాగస్వామ్యులం అవుతామని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ బీఆర్ఎస్ మహిళా నాయకురాలు అరుణ, లావణ్య, భాగ్యలక్ష్మి, సరస్వతి, ధనలక్ష్మి, హర్ష తదితరులు పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
శుక్రవారం | అక్టోబర్ 27 2023 | www.navatelangana.com

పలు గ్రామాల్లో బీఆర్ఎస్ బూత్ కమిటీల ఏర్పాటు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండలంలోని రావల్ కోల్, ఎల్లంపేట, రాజబోల్లారాంతండా మునిరాబాద్ గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దయానంద యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బూత్ కమిటీలుగా ఏర్పాటైన ప్రతి ఒక్కరూ రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన బూత్ కమిటీలు గడపగడపకూ తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు హరత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేశం, సర్పంచ్‌లు మహేందర్ ముదిరాజ్, గణేష్, మాంగ్య నాయక్, మేకల వెన్నెల రామకృష్ణుడు, ఎంపీటీసీ కుమార్ యాదవ్, నాయకులు రాజమల్లా రెడ్డి, మండల మహిళా ప్రధాన కార్యదర్శి నవనీత, రవి, ప్రభాకర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్, రాజశేఖర్, సత్తిరెడ్డి, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ అసెంబ్లీ టికెట్ రాకపోవడంతో మనస్తాపం

- నేడు తన భార్య డా.ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరిషరెడ్డితో కలిసి బీఆర్ఎస్‌లో చేరుతాం
- మోసపోయిన బాధితులతో కలిసి కొడంగల్‌లో రేవంత్‌రెడ్డిని ఓడిస్తాం : కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ అసెంబ్లీ టికెట్ రాకపోవడంతో కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మనస్తాపం చెందాడు. నేడు తన సతీమణి డా.ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషరెడ్డితో కలిసి బీఆర్ఎస్‌లో చేరనున్నట్టు ఆయన తెలిపారు. గురువారం కాప్రా ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కోసం, రేవంత్‌రెడ్డి కోసం నిరంతరం పాటు పడితే తనకు అన్యాయం చేశారు. రేవంత్ రెడ్డితో మోసపోయిన బాధితులను ఏకం చేసి కొడంగల్‌లో రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ప్రచారం చేసి ఓడిస్తామని తెలిపారు. కరోనా సమయంలో ఎంతో మంది పేద ప్రజలకు నిత్యవసర సరుకులు, రెండు పూటలా భోజనం పెట్టి సేవ చేశానన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో అన్ని రకాల సర్వేల్లో సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి బంపర్ మెజారిటీతో గెలుస్తాడని తేలినా రేవంత్ రెడ్డి మాత్రం ఓడిపోయే మూడో స్థానంలో ఉన్న పరమేశ్వర రెడ్డికి టికెట్ ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించేందుకే పరమేశ్వర రెడ్డికి టికెట్ ఇచ్చారని విమర్శించారు. సర్వేల ఆధారంగా టికెట్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ తనను మోసం చేసిందని, రేవంత్ రెడ్డి వాడుకుని అహంకారంతో తన గొంతును తడి బట్టతో కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. కొడంగల్ ప్రజలు తిరస్కరిస్తే మల్కాజిగిరి నుంచి ఎంపీగా గెలిపించి సొంత తమ్ముడిగా సొంత డబ్బులు ఖర్చు చేసి ఎంతో చేస్తే రేవంత్ రెడ్డి వాడుకుని వది లేశారని తెలిపారు. త్వరలోనే రేవంత్ బాధిత సంఘం ఏర్పాటు చేస్తామని తెలిపారు. రేపు ఒకవేళ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే రజాకార్ల రాజ్యం వస్తుందని తెలంగాణను అమ్మే స్తాడని సోమశేఖర్ రెడ్డి ఎద్దేవా చేశారు. తాను మోస పోయినట్టు ఇంకేవ్వరూ మోసపోవద్దనీ, రేవంత్ రెడ్డి వద్ద మోసపోయిన వారందరూ తనతో కలిసి రావాలని కోరారు. కొడంగల్‌లో రేవంత్ మోసాలను ప్రజలకు తెలియజేసి రేవంత్ రెడ్డిని ఓడిస్తామని తెలిపారు. కాంగ్రెస్‌ను వదిలి రేపు తన సతీమణి ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష రెడ్డి తో కలిసి బీఆర్ఎస్‌లో చేరనున్నట్టు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి తెలిపారు.

పోలీసు తనిఖీల్లో రూ.5.16 లక్షలు పట్టివేత



నవతెలంగాణ-జవహర్ నగర్

ఎన్నికల నియమావళిలో భాగంగా యాప్రాల్లోని శైలిగార్డెన్ ప్రాంతంలో పోలీసులు గురవారం వాహనాలు తనిఖీ చేశారు. బోయిన్‌పల్లికి చెందిన కమలేష్ అనే వ్యక్తి మోటర్సైకిల్‌పై వెళ్లుతుండగా ఆ వాహనాన్ని తనిఖీ చేయగా, అతని వద్ద రూ.1.50 లక్షల నగదు, 3.60లక్షల విలువచేసే 97 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. సరైన ఆధారాలు చూపకపోవడంతో నగదును మేడ్చల్ ఎన్డీఓ వద్ద జమ చేయనున్నట్టు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు.

నేడు తుంకుంటలో కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం

- కాంగ్రెస్ మూడుచింతలపల్లి మండలాధ్యక్షులు బొమ్మలపల్లి నర్సింలు యాదవ్



నవతెలంగాణ-శామీర్‌పేట

తుంకుంట మున్సిపల్ కేంద్రంలోని మొగుళ్ళ వెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్లో నేడు మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభించనున్నట్టు కాంగ్రెస్ మూడుచింతలపల్లి మండలాధ్యక్షులు బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ తెలిపారు. గురువారం మండలంలోని తుంకుంట మున్సిపాలిటీ, శామీర్‌పేట, మూఢుచింతలపల్లి మండ లాల కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రెష్ (జంగయ్య)యాదవ్, టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ హాజరవుతున్నట్టు తెలిపారు. మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజప్రతినిధులు, వివిధ కమిటీల సభ్యులు,మహిళా కాంగ్రెస్ , యువజన కాంగ్రెస్, దళిత కాంగ్రెస్, బీసీ సెల్, ఎన్ఎస్‌యూఐ,తో పాటు బూత్ కమిటీల సభ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఘనంగా పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించే పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా యంత్ర ప్రతిష్టాపన, శంకువును ఏర్పాటు చేసి పూర్ణాహుతి హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి రఘు మాట్లాడుతూ గ్రామస్తుల అందరీ సహకారంతో ఆలయ నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించి, పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నీరుడి రఘు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మార్కంటి యాదయ్య, మాజీ అధ్యక్షులు సార రామలింగం, సర్పంచ్ బాబు యాదవ్, వార్డు సభ్యులు, యూత్ అధ్యక్షులు మర్కాంటి నాగరాజు, ఉపాధ్యక్షులు జీ.పరమేష్, శ్రీరామ్, గౌతమ్, ప్రధాన కార్యదర్శి శ్రావణ్, తిరుమణి రమేష్, సంఘం నాయకులు మేకల కృష్ణ, బాలు, తుపాకుల కృష్ణ, దేవేందర్, ప్రభాకర్, నర్సింహ, శ్రీనివాస్, రాజు గ్రామ పెద్దలు నక్క మల్లికార్జున్, మల్లెల కృష్ణ, కోలా వెంకటేష్, గాదం రాములు, డప్పు కృష్ణ, దుందిగాళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

- మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రెష్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం సాధ్యమవుతుందని మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. ఇంటింటికీ కాంగ్రెస్ యాత్రలో భాగంగా గురు వారం బోడుప్పల్ నగర పరిధి 19 డివిజన్ కాంగ్రెస్ ఇన్‌చార్జి బొమ్మకు శ్రీని వాస్ ఆధ్వర్యంలో నిర్వ హించిన యాత్ర సందర్భంగా ఈస్ట్ బందావనం కాలనీకి చెందిన పలువురు బొమ్మకు శ్రీనివాస్ నేతృత్వంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో మాటలు తప్ప చేతుల లేవన్నారు. అన్ని వర్గాలు దోపిడీకి గురైనాయని వాపోయారు. కాంగ్రెస్ గెలుపు తథ్యమని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను పక్కగా ఆమలు చేస్తామని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ఈస్ట్ బృందావన్, వెస్ట్ హనుమాన్ నగర్ కాలనీలకు చెందిన నాయకులు వి.అనిల్ కుమార్, డి. సత్యనారాయణ, హనుమంత రావు, శ్రీనివాసులు, అనంత్ కుమార్, టి.రవిచారి, వి. శ్రీనివాస్, భగవాన్ రెడ్డి, విజయ్ కుమార్, సంతోష్ గుప్తా, మునీరుద్దీన్, కుమారస్వామి, సదానంద్, లక్ష్మణ్ ,ఆనంద్,రమేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఉమాపతి రెడ్డి, పరమేశ్వర, టైల్స్ శ్రీను, వెస్ట్ హనుమన్ నగర్ చెందిన కాలనీ నాయకులు దామోదర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దాన గళ్ళ ఎల్లం, బాదం రవి, బాలనర్సయ్య, కె.ఎస్ అబ్రహం, గాలయ్య, ప్రసాద్, చెక్కినాల శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, అరవింద్ రెడ్డిలకు కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షులు పోగుల నరసింహరెడ్డి ,తదితర నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- కాంగ్రెసన్ దమ్మాయిగూడా మున్సిపల్ అధ్యక్షులు ముప్పు రామారావు



నవతెలంగాణ-కీసర

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ దమ్మాయిగూడా మున్సిపల్ అధ్యక్షులు ముప్ప రామారావు అన్నారు. గురువారం దమ్మాయిగూడాలోని 10వ వార్డులో ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ దమ్మాయిగూడా మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సామల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు వెంకటేశ్, సరితా, రాము, ప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేదవారికి సేవ చేయడంలోనే ఆనందం

- కార్పొరేటర్ మెట్టు ఆశాకుమారి



నవతెలంగాణ-జవహర్ నగర్

పేదవారిని ఆదుకుని, వారికి ధైర్యం అందించి, సేవా చేయడంలోనే తనకు ఆనందం ఉందని కార్పొరేటర్ మెట్టు ఆశాకుమారి అన్నారు. కార్పొరేషన్‌లోని 7వ డివిజన్ బీజేఆర్‌నగర్‌ల్లో నివసించే కుంచాల సుబ్బరత్నమ్మ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ మెట్టు ఆశాకుమారి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం డివిజన్ అధ్యక్షులు మెట్టు వెంకన్నతో ఆ బాధిత కుటుంబానికి రూ.5 వేలు అందజేశారు. పరామర్శించిన వారిలో అంబాజీ, భిక్షపతి, మాధవరావు, బస్తీవాసులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
శుక్రవారం | సెప్టెంబర్ 27, 2023 | www.navatelangana.com

నేడు మేడ్చల్ మండలంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-మేడ్చల్



నేడు మేడ్చల్ మండలంలో శ్రీనివాస కల్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్టు కాంగ్రెస్ మున్సిపల్ మాజీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ లు హజరవుతున్నట్టు తెలిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పానుగంటి మహేష్ కుమార్, ఆనంద్ కుమార్, కిరణ్ రెడ్డి, లక్ష్మణ్ ముదిరాజ్, సందీప్ రెడ్డి, రంజిత్ ముదిరాజ్, సందీప్ యాదవ్, దండు శ్రీకాంత్, లవంగు రాకేష్, గుండా శ్రీధర్, పత్తి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా గుడిసెలు వేస్తే కఠిన చర్యలు

- అక్రమంగా వెలసిన గుడిసెలను తొలగిస్తాం
- శామీర్‌పేట ఆర్ఐ సుమలత
- అక్రమంగా వెలసిన గుడిసెలను పరిశీలన



నవతెలంగాణ-శామీర్‌పేట

దేవాదాయ శాఖ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని శామీర్‌పేట మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుమలత హెచ్చరించారు. గురువారం శామీర్‌పేట మండలం తుంకుంట మున్సిపాలిటీ దేవర్‌యాంజల్ పరిధిలోని దేవాదాయశాఖ భూమి సర్వే నెంబర్ 709లో స్థానికేతరుల అక్రమంగా వెలసిన గుడిసెలను పరిశీలించారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ... దేవర్‌యాంజల్ పరిధిలోని దేవాదాయ శాఖ భూమిలో స్థానికేతరులు అక్రమంగా గుడిసెలు వేస్తున్నారని శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ పెండెం లక్ష్మీనారాయణ, తహసీల్దార్ సత్యనారాయణకు చరవాని ద్వారా ఫిర్యాదు చేశారని తెలిపారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు దేవస్థానం మాజీ చైర్మెన్ పెండెం లక్ష్మినారాయణ సమక్షంలో దేవాదాయ శాఖ భూముల్లో వెలసిన గుడిసెలు పరిశీలించినట్టు వివరించారు. ఈ విషయాని తన పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుని, అక్రమంగా నిర్మిస్తున్న గుడిసెలను తొలగిస్తామన్నారు. అనంతరం అక్రమ గుడిసెలు తొలగించి దేవాదాయ భూములు కాపాడాలని అధికారులను మాజీ చైర్మెన్ కోరారు.

కాంగ్రెస్ సేవలు మరువలేనివి

- మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి



నవతెలంగాణ-ఘటకేసర్

కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి ఎంతో సేవచేసిందని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధి కొర్రెముల సింగిల్ విండో డైరెక్టర్ గోపు బాల్‌రాజ్‌యాదవ్, తన అనుచరులతో కలిసి సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి ఎంతో సేవ చేసిందని, అన్ని రంగాల్లో దేశాన్ని అభివృద్ధి చేసిందన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఆహంకారంతో విర్రవీగుతున్నారని బీఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికల్లో ఓటమి తప్ప దన్నారు. ఒకప్పుడు పూలు, పాలు అమ్మిన మంత్రి మల్లారెడ్డి ఇప్పుడేమో భూములు కబ్జాలు చేస్తున్నారని, బీఫాంలు ఇస్తూ డబ్బులు దండుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని తెలిపారు. మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో పార్టీలో రాములు, బాత్క జంగయ్య, మధు, వెంకటేష్, మల్లేష్, బిడ్డ, వెంకటేష్, మల్లికార్జున్, మహేష్, పవన్, శ్యామల, సాయి, మహిళలు తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు కర్రె రాజేష్ కందుల కుమార్, వంశీ, శ్రవణ్, బైండ్ల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ద్రోహులతో కలిసి ఉండలేం

- బీఆర్ఎస్‌కు ఉద్యమకారులు మూకుమ్మడి రాజీనామాలు
- నేడు కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-బోడుప్పల్



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో అనేక అవమానాలు, అక్రమ కేసులపాలై ఏనాడూ ఉద్యమాన్ని విడవకుండా పార్టీ బలోపేతానికి పని చేశామనీ, కానీ ఇప్పుడు ద్రోహుల చేతిలో ఉన్న బీఆర్ఎస్‌కు ఉద్యమకారులతో పనిలేకుండా పోయింది. అందుకే బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నామని బోడుప్పల్ బీఆర్ఎస్ (నాటి టీఆర్ఎస్) ఉద్యమకారులు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. గురువారం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో సుమారు 1700 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టడంలో తామంతా కీలక భూమిక పోషించిన నాటి జేఏసీ చైర్మెన్, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నత్తి మైసయ్య మాట్లాడుతూ నాడు ఉద్యమంలో ఏనాడూ జెండా పట్టనోడు, ఒక్క రోజు ఉద్యమం చేయని వారు పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తమపై పెత్తనం చెలాయిస్తూ మమ్మల్ని అవమానాల పాలుజేస్తుంటే ఇంకా పార్టీలో ఏలా ఉండాలో అర్థం కావడం లేదన్నారు. తామంతా ఉద్యమం చేస్తుంటే ఎక్కడ తెలంగాణ అంటూ వెకిళి చేష్టలతో మమ్మల్ని అవహేళన చేసిన వారికే నేడు పార్టీలో ప్రాధాన్యత ఉందనీ, ఇంకా అవమానాలు భరించలేకనే పార్టీకి పదవులకు రాజీనామా చేస్తున్నామని వాపోయారు. పార్టీకి రాజీనామా చేసిన వారిలో ఉద్యమకారులు ఈగ వెంకటేష్, తోటకూర శ్రీశైలం యాదవ్, తలారి క్రిష్ణ యాదవ్, శ్రీరాముల రమేష్, పాక రాము యాదవ్, మాజీ ఎంపీటీసి సభ్యురాలు నత్తి జంగమ్మ, ఉటుకూరి శారద, పొన్నం నీలిమ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొబ్బల లక్ష్మా రెడ్డి తదితరులు ఉన్నారు. కాగా నేడు కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు వారు ప్రకటించారు.

బండారి లక్ష్మారెడ్డికి పెరుగుతున్న ప్రజల మద్దతు

- కార్యకర్తలకు రావుల శ్రీధర్‌రెడ్డి దిశా నిర్దేశం

నవతెలంగాణ-కోప్రా



ఉప్పల్‌లో ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి రోజురోజుకూ ప్రజల నుంచి మద్దతు పెరుగుతోందని ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం ఉప్పల్ నియోజకవర్గం, మల్లాపూర్ డివిజన్‌లోని వీఎస్ఆర్ గార్డెన్స్‌లో ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉప్పల్ నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావే శానికి బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ ఎం.బీ.సీ. చైర్మన్ తాడూరి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సమావేశంలో రావుల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతూ, బండారి లక్ష్మారెడ్డి గెలుపునకు అనుసరించాల్సిన విధా నాలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ, కార్యకర్తాల్లో ఆయన జోష్ నింపారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను, సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. బీఆర్ఎస్‌కు కార్యకర్తలే పట్టుగొమ్మలని, ప్రతి ఒక్కరినీ కలుపుకుపోతూ, పార్టీ సైన్యాన్ని పెంచుకుంటూ జోరుగా ప్రచారం చేయాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా మేనిఫెస్టోనీ స్పష్టంగా వివరిస్తూ, కాంగ్రెస్, బీజేపీ ఫేక్ హామీలను, ఎత్తుగడలను ఎప్పటికప్పుడూ తిప్పి కొట్టే అంశాల పట్ల గులాబీ సైనికులకు వెల్లడించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తనకు ఉప్పల్ నియోజకవర్గం టికెట్ ఇచ్చినందుకు కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టికెట్ వచ్చిన తర్వాత ఉప్పల్ నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం అయినటువంటి 100 పడకల ఆస్పత్రిని కేసీఆర్‌కు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసి మంజూరు చెపించానన్నారు. విద్యార్థుల భవిష్యత్ కోసం జూనియర్ , డిగ్రీ కళాశాలలు తీసుకొస్తానని భరోసానిచ్చారు. అధికారంలో లేకుండానే మీకోసం ఇంత చేస్తున్న తనకు అవకాశం ఇస్తే తెలంగాణలోనే ఉప్పల్ నియోజకవర్గాన్ని నెంబర్‌వన్ స్థానంలో నిలబెడతానని హామీనిచ్చారు. ఈ సమావేశానికి పది డివిజన్ల కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ల ప్రసిడెంట్‌లు, ముఖ్య నాయకులు, ఉద్యమ నాయకులు, పార్టీ మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రౌడీషీటర్ ఖైసర్ అరెస్టు

- రూ.100కోట్లు సంపాదించిన నేరస్తులు
- 22 క్రిమినల్ కేసులు, పీడీ యాక్టు నమోదు

నవతెలంగాణ-సిటీబ్యూరో



పోలీసుల కండ్లుగప్పి తప్పించుకుని తిరుగుతున్న రౌడీషీటర్ మహమ్మద్ ఖైసర్ అలియాజ్ చోర్ ఖైసర్‌ను హబీబ్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. గురువారం ఎల్.రాజా వెంకట్‌రెడ్డితో కలిసి డీసీపీ బాలస్వామీ తెలిపిన వివరాల మేరకు.. 1995 నుంచి నేరాలకు తెర లేపిన నిందితుడు అదే సంవత్సరం నాంపల్లిలోని ఓ కల్లుదుకాణంలో అఫ్జల్ అనే వ్యక్తిని దారుణంగా హత్య చేశాడు. అప్పటి నుంచి పలు సార్లు జైలు కెళ్లొచ్చినా తీరుమార్చుకోలేదు. కొందరు పాత నేరస్తులతో కలిసి క్రిమినల్ గ్యాంగ్‌ను ఏర్పాటు చేశాడు. వారి సహాయంతో పలు హత్యలు, భూకబ్జాలు, అమాయకులపై దాడులు చేయడం, సెటిల్‌మెంట్లు, బెదిరింపులతో దాదాపు 100కోట్లు సపాదించినట్టు పోలీసులు గుర్తించారు. నిందితుడిపై దాదాపు 22 క్రిమినల్ కేసులు నమోదైయ్యాయి. 2011లో ఏడాదిలో నిందిడిని నగరం నుంచి బహిష్కరించారు. ఆ తర్వాత నగరానికి వచ్చిన నిందితుడు తిరిగి నేరాలకు పాల్పడ్డాడు. మరో కేసులో యాదగిరి అనే వ్యక్తి నుంచి రూ.2లక్షల సుఫారీ తీసు కున్నాడు. అయితే ఆ పని పూర్తి చేయకపోవడంతో తన డబ్బులు తిరిగివ్వాలని యాదగిరి ఖైసర్‌ను అడిగాడు. ఆ డబ్బులు ఇవ్వకపోగా మరో 4 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. భయాందోళనకు గురైన యాదగిరి రూ.2లక్షలు చెల్లించాడు. అయినా ప్రతిసారీ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో ఓ సారీ రూ.20వేలు, మరో సారీ రూ.15వేలు ఇచ్చాడు. అంతటితో ఆగకుండా మరి కొంత డబ్బులు కావాలని ఖైసర్ డిమాండ్ చేయడంతో విసుకు చెందిన యాదగిరి పోలీ సులకు ఫిర్యాదు చేశాడు. హబీబ్‌నగర్ పోలీసులు కేసునమోదు చేయడంతో ఖైసర్ పారిపోయాడు. అప్పటి నుంచి తప్పించుకుని తిరుగుతున్న ఖైసర్ నగర శివారల్లో ఉన్నట్లు సమాచారందుకుని అరెస్టు చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

HMDA

శుక్రవారం | అక్టోబర్ 27, 2023 | www.navatelangana.com

IN THE COURT OF THE HON'BLE AJCJ CUM VII AMM, R.R.DISTRICT, AT:HAYATNAGAR O.S. NO. 219 OF 2020

BETWEEN:
G.Mahesh Reddy, …Plaintiff.
AND
Gaddam Babaiah and others … Defendants.

To
D1. Gaddam Babaiah S/o Late G.Jangalaiah @ Jangaiah Aged: about 66 years, Occ: Agriculture R/o H.No.22-2-272, Noorkhan Bazar, Dabirpura,Hyd.
D2. Gaddam Sudhakar S/o Gaddam Babaiah Aged: about 41 years, Occ: Business R/o H.No.22-2-272, Noorkhan Bazar, Dabirpura,Hyd.
D3. Gaddam Prabhakar S/o Gaddam Babaiah Aged: about 37 years, Occ: Business R/o H.No.22-2-272, Noorkhan Bazar, Dabirpura,Hyderabad.
D4. Gaddam Dayakar S/o Gaddam Babaiah Aged: about 34 years, Occ: Business R/o H.No.4-6-42, Khas Bagh, Hayatnagar, Hyd.
D7.Maqsood Ali Baig, S/o. Mahaboob Ali Baig Aged: about 70 years, Occ: Business R/o 10-5-86, First lancer, Ahmednagar, Hyd.
D9. Pagoti Venkataramanamma, W/o.P.Tirupathi,Aged: about 49 years, Occ: Houswife R/o Flat No.203, H.No.17-1-388/42/A, Srilaxminagar Colony, 4 th lane, Saidabad, Hyderabad.
D10. Gajjala Venkataramana S/o G. Mallaiah Aged: about 51 years, Occ: Business R/o Flat No.104, Adarsh Apartments, H.No.17-1-388/2/42/A, Srilaxminagar Colony, 4 th lane, Saidabad, Hyderabad.
D11. Ismail Ali Baig, S/o.Late Mirza Kazam Ali Baig Aged: about 44 years, Occ: Business R/o 10-5-86, First lancer, Ahmednagar, Hyd.

Take notice that the plaintiff has filed the above suit for Declaration of Title and to declare registered sale deeds as null and void and for consequential perpetual injunction against you and this Hon'ble Court was pleased to order for steps by way of paper publication for your appearance before the above court on 09.11.2023, at 10:30 AM either in person or through an authorized advocate and answer the claim of the plaintiff, failing which the above suit will be heard and decided as per material available on record..

//BY ORDER OF THE HON'BLE COURT//

J.VENKAT RAM REDDY
ADVOCATE
Flat No.301,Veenusvilla Apts,, Srilaxminagar,LB Nagar, Hyderabad -68
Mobile: 9849702358
Counsel for the Plaintiff

IN THE COURT OF HON'BLE IInd ADDL. JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICTS :: AT: MALKAMIRI O.S.No 794 of 2023

BETWEEN:
Smt, Gundi Santhamma & Others ....PLAINTIFFS
AND
1.The Tahsildar, Kapra Mandal, Kapra, Medchal- Malkaigiri District-500062
2 ALL CONCERNED . ... DEFENDANTS

To,
The All concerned.

Please take notice that the Plaintiffs above named has filed suit for declaration of legal heirs of GUNN SHIVA RAJ who died intestate on l8th Day of January 2006 at Kandiguda, vide in its OS No, 794 of 2023 on the file of Hon'ble IInd ADD.. Junior Civil Judge, MEDHAL MALKAJGIRI DISTRICT declaring the plaintiffs as legal heirs of Late GUNDI SHIVA RAJ if any person or persons having any claim or objection May appear before the above Court on 15/11/2023 in person or through Advocate By 10:30 AM orelse the matter will be decided as per Law,

(By the order of the court)

M. Uday Kumar
Advocate
Off: 4/1, Arraravathi Apts, Malkajgiri X Roads,Hyd, H.No. 15-17/56/2, Venkatadri Nagar, Mirjalguda, Malkaigiri Hyderabad-47,
Cell:9848629511

IN HIE COURT OF THE HONOURABLE V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT : HYDERABAD O.S.No. 1247 OF 2021

BETWEEN:
Union Bank or India, No.6-1-67/14, First Floor, Sailabad, Hyderabad ...PLAINTIFF
Vs.
Mr. Vemula Suresh and another DEFENDANTS

To
Defendant No.1
Mr.Vemula Suresh S/o) Vemula Shankaraiah , Age:Major,H.No.Flat No.303,Sri Koteshwara Residency, Jayanagar,Kukatpally,Hyderabad-500072.
Defendant No.2
Mr.Vemula Prakash S/o Not known to Plaintiff Age:Major,H.No. Flat No.303,Sri Koteshwara Residency, Jayanagar, Kukatpally, Hyderabad--500072.
... DEFENDANTS

Please note that the above case is filed against you for recovery of money Rs.11,67,906/- Rupees Eleven Lakhs Sixty Seven Thousand Nine Hundred and Six Only) plus interest. The case is posted to 30.10.2023for your appearance. You are directed to appear on 30.10.2023 at 10.30 AM before the said court either in person or through Advocate. If you are thiled to appear the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)

R.V.SUBBA RAO,
ADVOCATE
No. F-132 , 1st Floor, Down town Mall Lakdikapool, Hyderabad-) 500004
COUNSEL FOR PLAINTIFF
Ph:9246501145

PUBLIC NOTICE

The General Public hereby informed that my client **MANUKAR REDDY GONE S/O GONE RAJI REDDY** is entered into an Agreement to purchase the Semi finished Residential House on Plot bearing No 33 admeasuring 167.0 Sq Yrds or 139.61 Sq Mtrs covered by Sy Nos.355/1, 355/2, 355/3, 355/4 and 356/1, 356/2, 356/3 and 356/4 of Balaji Colony vide layout permit No 000074/LO/Plg/HMDA/2020 situated at the Than Thumkunta Village and Gram Panchayath Now Thumkunta Village and Municipality, Shameerpet Mandal, Medchal Malkajigiri Dist from Kunchala Gopal S/o Kunchala Ankamma and Kunchala Kondal Rao vide Agreement of Sale Dated 21.10.2023 and paid part of the Sale consideration.

If any person have got any title/right or objections for sale of the schedule property may contact the undersigned within (7) days from the date of publication of this notice along with the original documents in support of claims. The objections /claims shall not be entertained after stipulated period of time and presumed that there are no claims or interest and My client will proceed with the transaction.

Schedule of Property

All That the property consisting of the Semi finished Residential House on Plot bearing No 33 admeasuring 167.0 Sq Yrds or 139.61 Sq Mtrs covered by Sy Nos 355/1, 355/2, 355/3, 355/4 and 356/1, 356/2, 356/3 and 356/4 of Balaji Colony vide layout permit No 000074/LO/Plg/HMDA/2020 situated at the Than Thumkunta Village and Gram Panchayath Now Thumkunta Village and Municipality, Shameerpet Mandal, Medchal Malkajigiri Dist and bounded as:
North : Plot No 34
East : 30'-0" Wide Road
South : Plot No 32
West : Plot No 46

B. PRAVEEN KUMAR
V.SUBHA LAKSHIMI
P.GRAHITHA GRACE
ADVOCATES
Off.105, Plot 31, Chittareddy Colony, Tadbund X Road, Secunderabad,
Phone:9618131713

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT AT : SECUNDERABAD. O.S.NO.525 OF 2023

Between:
1.Smt Pasupunuti Surekha, W/o. Late Pasupuniti Uma Mahesh @ Uma Mahesh, Aged about 48 years, Occ: House Wife.
2.Kumari Pasupunuti Srija, D/o. Late Pasupuniti Uma Mahesh @Uma Mahesh, Aged about 22 years, Occ: Student.
3.Pasupunuti Abhilash, S/o. Late Pasupuniti Uma Mahesh @ Uma Mahesh, Aged about 18 years, Occ: Student.
All are Resident of H.No. 12-8-229/1, Mettuguda, Secunderabad, Hyderabad-500 017. …..Plaintiffs
And
1.The Tahisildhar Marredpally Mandal, Hyderabad.
2. ALL CONCERNED, TO WHOM SO EVER IT MAY CONCERN … Defendants

Please take notice that the Plaintiff filed Suit for Declaration of legal heirs against the Defendants, above plaintiffs are legal heirs of late Pasupunuti Uma Mahesh, If any person/s having any sort of objections, right they may appear before the Hon"ble Court on **29-11-2023 at 10:30am** in person or through an advocate. If you fail to appear before the Hon'ble Court on the above said date and time the matter will be decided according to law.

"BY ORDER OF THE COURT"

GADDAM. HANUMAN
Advocates
COUNSEL FOR Decree Holder
Flat No.303, IVth Floor, Prem Sagar Apartment, Street No.3, Tarnaka, Secunderabad-500 017.
Cell.No. 9849030804

IN THE 1st JUNIOR CIVIL JUDGE COURT AT RAJENDRANAGAR EP No. 42 OF 2023 IN OS No.186 OF 2008

Between :-
Smt. P Gnanaprasuna (died) per LRs M. Narsimloo & 2 others .....Petitioners / Appellants
AND
T.J. Samuel & others ....Defendants / Respondents

To
R-1. Sri T.J. Samuel S/o. T.S. Joseph aged 65 years, President, Postal Employees Co-op. House Construction Society R/o. P&T Qtrs. Ashok Nagar, Hyderabad.
R-6. Smt. K. Sudha Rani W/o. K. Pundarika Prasad aged 50 years, Occ: Housewife H.No.12-2-790/54. Ayodhyanagar. Mehdipatnam, Hyderabad.
R-8. Sri Pavan S/o. Late Brijmohan Singh, Occ. Business, R/o.H.No.13-1-59, Mangalhat, Hyderabad.

Whereas the Petitioners / Appellants filed the above EP No.42/2023 before the Hon'ble 1st Junior Civil Judge, Rajendranagar, Ranga Reddy Dist. The Hon'ble Court by an order dated 19.10.2023, was pleased to post the matter to dt. **28.11.2023** for your appearance before the court at 10.30 am either in person or through counsel on that day, otherwise, the matter will be heard and decided exparte in your absence.

(By order of the court).

Mohd. Riyaz Pasha
Advocate
Flat No.402, 4th Floor, A.N. Square Complex, Rajendranagar X Road, Upper (v), R.R.Dist.
Ph.9346316821.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE COURT RANGA REDDY DISTRICT : AT : IBRAHIMPATNAM O.S.No. 125 OF 2021

Between:-
SUDAM LAXMAIAH ……Plaintiff
AND
BANDI RAMULU and others …..DEFENDANTS

To
Nathuram Patel S/o Late Nanji patel Age 54 years, Occu: Business, R/o H.No. 11-9-43, Laxmi Nagar Colony Kothapet X Road Hyderabad …. Defendant NO 5
Dheraj Patel S/o Karsan Patel Age 43 years, Occu: Business, R/o H.No. 11-9-43, Laxmi Nagar Colony, Kothapet X Road Hyderabad ….. Defendant NO 6

Please take notice that the Plaintiff herein above has filed the above Suit against you for PERIPETUAL INJUCTION in which you are the defendant No 5, and 6. The above suit stands posted to **24-11-2023 at 10.30 A.M.** for your appearance and in case of your default to appear in person or through counsel, the same will be heard and determined in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)

Sd/-
G.MADHUSUDHAN REDDY
E. RAVINDER REDDY
B. ANAND
ADVOCATES
Flat no 404 Balaji residency, Gokul nagar, Tarnaka, Secunderabad - 500017
Mobile no - 9573263152

THE COURT OF HON'BLE VIII JUNIOR CIVIL JUDGE CITI CIVIL COURT AT:HYDERABAD E.P.NO.632 OF 2023 IN O.S.NO.2708 OF 2019

BETWEEN :-
C.Sridhar. .....Decree Holder
AND
Dr.Daduvai Chandra Mohan. .....Judgement -Debtor.

To,
1. Daduvai Chandra Mohan, S/o.Late Dr.Daduvai Kistaiah, Occ:Medical Practitioner, R/o.H.No.3-3-836/1, Kutbiguda, Hyderabad. ......JDR 1

Where as the DHR filed the above E.P. 632 OF 2023 against you before above court, the Hon'ble court directed to issue summons through paper publication up on you Please Take Notice that the above E P is posted on **21-11-2023 at 10.30 am** for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)

M/s.G.Madan Mohan
A.Sameer Kumar,
Kanthi Kiran Reddy
Advocates
Rd.No.12, Banjara Hills, Hyderabad.

IN THE COURT OF THE VI ADDITIONAL DISTRICT JUDGE RANGAREDDY DISTRICT, AT: PRASHANTH NAGAR GWOP NO. 43 OF 2023

Between:
Smt. D. Bharathi .....PETITIONER
VS.
All Concerned .....RESPONDENTS

NOTICE

To whomsoever it may concern, the above named petitioner has filed the above O.P. U/s 8(2) of Hindu Minority and Guardianship act, 1956 R/W Sec. 29 of Guardians and Wards Act seeking permission of the court to permit her to dispose off half share of her minor son (D. Goutham Rao) in petition Schedule described house bearing No.8-82 comprising of Ground Floor having built up area of 600 sq.feet in Plot No.82 adm 150 sq.yds situated in Sy.No.69 of Miyapur Village, Serilingampally Mandal, R.R. District and the Petitioner invest the sale proceeds from the disposed off half share of her minor son in any nationalized bank in the name of minor in fixed deposit and utilize the interest accrued there for his education and maintenance till the suitable property is identified for purchase in the names of both Petitioner & the minor son and the case stands posted to 09.11.2023 for objections if any.

In case anybody has got any objection in the above matter, they may appear at 10.30 A.M. on **09.11.2023** in the above court either in person or through an Advocate with their objections if any.

(BY ORDER OF THE COURT)

Sd/-
P. RAM REDDY
Advocate
(Counsel for the Petitioner)

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT SECUNDERABAD O.S. No. 668 OF 2023

BETWEEN:
Sunchu Vijaya Lakshmi & others .....Plaintiffs
AND
1. The MRO, Musheerabad Mandal, Hyderabad, Secunderabad.
2. All concerned. .....Defendants

To,
All Concerned. ...Defendant No.2

Please take notice that the above named Plaintiffs filed a suit for Declaration to declare the Plaintiffs are the legal heirs of Late Sunchu Vijay Kumar and the same is stand posted to **30-10-2023**, if anybody having any objection in the above suit, appear at 10:30 a.m. before this Hon'ble Court in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per the law.

//By order of the Hon'ble Court//

S. NAGENDRA MOHAN
Advocate
Office at Namadagundu Secunderabad-61, T.S.
Cell No. 96189 50742

NOTICE

IN THE COURT OF THE HON'BLE IInd DISTRICT JUDGE (M.A.C.T.) AT KARIMNAGAR M.V.O.P.NO. 16 of 2023

Between:-
Rachakonda Madhavi and Others ....Petitioner
And
Malgey Mojesh and others ....Respondents

To
1.Malgey Mojesh S/o. Pandeeth, Age: 27 years, Occ: Driver of Ashok Leyland Trolley bearing No: TS-07-UT-3268 R/o. H.No. 372, New church, Dakulgi village, Hunnabad Taluka, Bidar District, Karnataka State, Now Presently R/o. H.No. 2-22/107/TN/22, FCI Colony, **Miyapur, Hyderabad**
2. Vonnapu Kumar S/o. Not known to the Petitioners, Age: Major, Occ: Owner of the Ashok Leyland Trolley bearing No: TS-07-UT-3268 R/o.H.No. 59-13-1, Kamika Nagar, Near Sakshi Press, **Balanagar of Hyderabad.**

Whereas the above named petitioners filed a Petition under sec.166 (1) (c) of M.V.Act for grant of compensation on account of the death of deceased Thula @Tula Sri Devi in a motor vehicle accident which has occurred on 24-6-2022 against you and where as the Notices sent to you by the court several times send by post was returned un served. Hence substitute service is ordered against you.

Take notice that the above OP is stands posted **on 06-11-2023 at 10:30 AM** for your appearance and counter if any and in case your failure to appear by person or through an Advocate on the said date at 10.30 AM before the court mentioned above, the matter will be heard and determined in accordance with law.

// By order of the Court //

Sd/-
K.GOPALA KRISHNA
Advocates,
H.No.7-3-358/1, Kashmirgadda, Karimnagar.
Cell.No.9849221990

IN THE COURT OF HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM III ADDITIONAL CHIEF JDGE CITI CIVIL COURT AT : HYDERABAD. O.P.NO.2186 OF 2021

BETWEEN:
Pottabathula@ Bandaru Anusha and Others. .....Petitioner
AND
Kakura Prudhvi and Others. .....Respondents.

To,
1. Kakura Prudhvi, S/o.K.Venkateshwar Reddy, Occ: Business/Owner of car bearing no.TS 15 EQ 2412, R/o.H.No.12-71/7/A, Srinagar Colony, Patancheru, Sangareddy Dist. .....RI

Please take Notice that the above OP is filed against you and others for grant of Compensassion the Hon'ble court posted above case on **30-10-2023 at 10.30 am** for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)

M/s.P.Chandra Mouli,
Advocate
H.No.8-1-58/5, Bangaru Enclave, Karmanghat, Hyderabad

నవతెలంగాణ

ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్

శుక్రవారం | అక్టోబర్ 27 2023 | www.navatelangana.com

నేటి నుండే సుధీర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం

నవతెలంగాణ - నాగోల్

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి మద్దతుగా నేటి నుంచే గడప గడపకూ ప్రచారం నిర్వహిస్తున్నట్లు నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలిపారు. శుక్రవారం ఉదయం ఐదు గంటల నుండి హనుమాన్ దేవాలయంలో పూజలు చేసి..ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నట్లు నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డి, నాగోల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవులు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రచార కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు శ్రేణులు, మహిళా నాయకులు, అభిమానులు, ఉద్యమకారులు, కార్యకర్తలు, అన్ని విభాగాలకు చెందిన కమిటీల నాయకులు, సభ్యులు పాల్గొనాలని కోరారు.

మహబూబ్ పాషా, నరహరిల

ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం



- సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ళ భాస్కర్

నవతెలంగాణ-తుర్కయంజాల్

కామ్రేడ్ మహబూబ్ పాషా, నరహరిల ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం అని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ళ భాస్కర్ అన్నారు. సీపీఐ(ఎం) పార్టీ రంగారెడ్డి జిల్లా ఉద్యమ నిర్మాతలు, బడుగు బలహీనవర్గాల ఆశా జ్యోతులు కామ్రేడ్ మహబూబ్ పాషా, నరహరిల 34వ వర్ధంతిని గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ రాగన్నగూడలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డి కిషన్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి కార్యక్రమంలో కాడిగళ్ళ భాస్కర్ మాట్లాడారు. పాషా, నరహరిలు ఇబ్రహీం పట్నం నియోజకవర్గం మంచాల్ మండలంలోని జాపాల గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టి పెరిగారని గుర్తుచేశారు. చిన్నతనం నుండే పేదల కష్టాలను, వెట్టిచాకిరిని, ఈ ప్రాంతంలో భూస్వాముల ఆగడాలను, అణచివేతలను కళ్లారా చూసి.. వీటన్నింటీ విముక్తి కోసం ఎర్రజెండాను చేతబట్టి పెద్ద ఎత్తున పోరాటాలు సాగించిన గొప్ప స్ఫూర్తి ప్రదాతలని కొనియాడారు. అనేక గ్రామాల్లో కమ్యూనిస్టు పార్టీని, ప్రజా సంఘాలను నిర్మించి, గ్రామ గ్రామాన భూ పోరాటాలను నిర్వహించారని తెలిపారు. అనేక ప్రభుత్వ భూములను పేద ప్రజలకు సాధించి పెట్టిన ఘనత వారికే దక్కుతుందని కొనియాడారు. కానీ నేటి పాలకవర్గాలు పోరాటాల ద్వారా పేదలు సాధించుకున్న భూములను తిరిగి భూస్వాములు, పెట్టుబడిదారులకు కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. పాషా, నరహరిల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, జిల్లా కమిటీ సభ్యులు గొరేంకల నర్సింహ, నాయకులు యం సత్యనారాయణ, ఐ.భాస్కర్, జే.ఆశీర్వాదం, బి. శంకరయ్య, ఆర్ ప్రశాంత్, కుంచెం వెంకటకృష్ణ, తోడే కృష్ణ కుమార్, మండల విజయ్ కుమార్, దోమలపల్లి శ్రీధర్, మద్దెల యాదయ్య పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌లో

పట్టుబడిన రూ.2లక్షల నగదు

నవతెలంగాణ - హయత్ నగర్

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాచకొండ కమిషనరేట్‌లో ఉన్న ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా వనస్థలిపురానికి చెందిన వీరేంద్ర నాథ్ నుండి రూ.2లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎల్బీనగర్ పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



శంకర్ నగర్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం ఊరేగింపు సందర్భంగా పోచమ్మ దేవాలయం ప్రతినిధి కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి, బాబు శ్రీనివాసులను గురువారం శాలువాలతో సత్కరించి, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పగిళ్ల నర్సింగ్, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు భిక్షపతి, సంజయ్, శ్రీకృష్ణ, పి. మల్లేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ- సంతోష్ నగర్

మహేశ్వరం అభివృద్ధి మంత్రి సబిత్మతోనే సాధ్యం



- పని చేసే ప్రభుత్వానికి అండగా నిలుద్దాం : ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ

నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితోనే సాధ్యం అని ఆ నియోజక వర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్లా అరవింద్ శర్మ అన్నారు. ఆర్కేపురం డివిజన్ పరిధి సౌభాగ్యపురంలోని వేంకటేశ్వర దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేసి..సబితా ఇంద్రా రెడ్డి గెలుపుపై గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరవింద శర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా నిలబడదామని అన్నారు. మంత్రిగా పనిచేస్తున్న సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. పనిచేసే ప్రభుత్వానికి అండగా నిలబడాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్‌కు ఏ పార్టీ పోటీ కాదు అని అన్నారు. మంత్రి నియోజకవర్గంలో ప్రైవేటు కంపెనీలు ఎన్నో తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారని చెప్పారు. శ్రీధర్, పెండ్యాల నగేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీని వాస్, సాజీద్, మంత్రి శ్రీనివాస్, జాహెద్, జగన్, శేఖర్, యాదవ రెడ్డి, రమేష్ గుప్తా, రమేష్ కురుమ, ఊర్మిళ రెడ్డి, సునీతా రెడ్డి, సుజాత రెడ్డి, మాధవి, అనురాధ, లత శ్రీ తదితరులు పాల్గొన్నారు.



సుధీర్‌రెడ్డికి ఎస్సీ ఉపకులాల మద్దతు

నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గ ఎస్సీ ఉప కులాల ఐక్యవేదిక సమావేశం గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సుధీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలుపిస్తాం అని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అన్ని వర్గాల వారికి లాభాదాయకంగా ఉందన్నారు. దళిత బంధు పథకం దేశానికి ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. అభివృద్ధి విషయంలో ఎల్బీనగర్ నియోజకవర్గం ఎంతో ప్రగతి సాధించిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎస్సీ ఉప కులాల సభ్యులందరం సుధీర్‌రెడ్డి విజయానికి మా వంతుగా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ ఎస్సీ ఉప కులాల సమన్వయ కమిటీ నాయకులు తూర్పాటి చిరంజీవి, ఆడాల రమేష్, జోగు రాములు, మల్లెపాక యాదగిరి, ఏర్పుల గాలయ్య, గోల్కొండ మైసయ్య, ఏర్పుల యాదయ్య, గంగం శివశంకర్, రాజేందర్, హరిబాబు, బాలాజీ గైక్వాడ్, బాల సుందరం, ప్రమీల, అనిత, పార్థపు శ్రీధర్, సరోజ, నిర్మల, పద్మ పాల్గొన్నారు.

సబితమ్మ గెలుపు కోసం దర్గాలో ప్రార్థనలు





నవతెలంగాణ - బడంగ్‌పేట్

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యేగా మరోసారి విజయం సాధించాలని కోరుతూ జల్‌పల్లి మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ దస్తగిర్ ఆధ్వర్యంలో గురువారం అజ్మీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి సహకారంతో కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మున్సిపల్ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని కొనియాడారు. మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి అధిక నిధులు మంజూరు చేసి ప్రజలకు కావాల్సిన రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు, మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికీ తాగునీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ ఘని, ఉస్మాన్, ముక్రం,యామిన్, అక్రం తదితరులు ఉన్నారు.

అంజన్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాం



రాంనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పరకాల వేణు బాబు గౌడ్

నవతెలంగాణ - ముషీరాబాద్

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని రాంనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పరకాల వేణు బాబు గౌడ్ అన్నారు. గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ముషీరాబాద్ నియోజకవర్గంలో మణెమ్మ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అంజన్ కుమార్ యాదవ్ ఎంపీ గా ఉన్న సమయంలో వారి గెలుపు కోసం పని చేశామన్నారు. ప్రస్తుత ఎన్నికలో కూడా ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ గెలుపు కోసం కూడా పని చేస్తామన్నారు. కచ్చితంగా అంజన్ కుమార్ యాదవ్‌ను ఈ సారి భారీ మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

అంబర్‌పేట సీటును పద్మశాలీలకు కేటాయించాలి



- అంబర్‌పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం డిమాండ్

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట నియోజకవర్గం సీటును బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పద్మశాలీలకు కేటాయించాలని నియోజకవర్గం పద్మశాలి సంఘం డిమాండ్ చేసింది. గురువారం విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షుడు పగిడిమర్రి హరి, ఉపాధ్యక్షులు ఎస్.నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి సిల్వేర్ జైసింహ, కోశాధికారి నక్క నరేష్, సంయుక్త కార్యదర్శి కె.శ్రీకాంత్‌లు మాట్లాడారు. అంబర్‌పేట నియోజకవర్గంలో 25 వేల పద్మశాలి ఓటర్లు ఉన్నారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పద్మశాలీలకు టికెట్ కేటాయిస్తే వారిని గెలిపిస్తామన్నారు. లేనిపక్షంలో తమ సంఘం తరఫున అంబర్‌పేటలో అభ్యర్థిని బరిలోకి దించుతామన్నారు. గతంలో ఈ నియోజకవర్గం నుంచి పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఆలే నరేంద్ర పోటీ చేస్తే గెలిపించామని గుర్తుచేశారు. కాంగ్రెస్, బీజేపీలు పద్మశాలీలకు అసెంబ్లీ సీటు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు నక్క, నాగేష్, ఎం.వినోద్, ఇ.యాదగిరి, ఎన్.మోహన్, జి.జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల తర్వాత టీఆర్టీ కాలనీ రెసిడెన్షియల్ ఎన్నికలు

- అడ్వైజర్ కమిటీ చైర్మన్ శంకర్

నవతెలంగాణ - అంబర్‌పేట

అసెంబ్లీ ఎన్నికల తర్వాత టీఆర్టీ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఎన్నికలు జరుగుతాయని అసోసియేషన్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ శంకర్ తెలిపారు. ఎన్నికలు జరిగినా కొత్త కమిటీ ఏర్పాటు అయ్యే వరకూ ఇది వరకున్న పాత కమిటీ కొనసాగుతుందని చెప్పారు. గురువారం నల్లకుంట డివిజన్ విద్యానగర్లోని టీఆర్టీ కాలనీలో జరిగిన అసోసియేషన్ కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాభిప్రాయం మేరకే సంఘం కార్యకలాపాలు కొనసాగుతాయని, ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు చేసుకుంటే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కాలనీ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సంఘం నిబంధనలకు వ్యతిరేకంగా పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాలనీలో నివాసముంటున్న వారు కాలనీ సంక్షేమంపై కోర్ కమిటీ, సంఘం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, రవీందర్, సునీల్, జెస్సీదాసు, విజయకుమార్, నర్సింగరావు, అబ్బాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



'ప్రతిభను చాటిన నెక్స్ట్ వేవ్ గ్రాడ్యుయేట్లు'



నవతెలంగాణ - హిమాయత్ నగర్

నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ న్యూ ఢిల్లీలో నిర్వహించిన 2వ కౌశల్ దీక్షంత్ సమారోహ్ లో నెక్స్ట్ వేవ్ గ్రాడ్యుయేట్లు ప్రతిభను చాటారని ఆ సంస్థ సీఈవో రాహుల్ అట్లూరి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్కిల్ ఇండియా ఇటీవల నిర్వహించిన కౌశల్ దీక్షంత్ సమారోహ్, నేటి ప్రపంచంలో నైపుణ్యం, ఆధారిత విద్య ప్రాముఖ్యత, ఔచిత్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతిభ, స్థిరత్వం, విజయాల స్ఫూర్తిదాయకమైన వేడుకను ప్రదర్శించిందన్నారు. సాఫ్ట్‌వేర్ కెరీర్‌ల కోసం అగ్రగామి అప్‌స్కిల్లింగ్ ప్లాట్‌ఫారమ్ గా వెలుగొందుతున్న నెక్స్ట్ వేవ్ తమ విద్యార్థులు సాయి కృష్ణ బోగా, స్రవంతి అత్యుత్తమ విజయాల చేత గుర్తించబడి ప్రత్యేక గౌరవాన్ని పొందారని, ఈ అద్భుతమైన ప్రతిభావంతులు తమ కష్టాలను విజయ పథమునకు మార్గంగా మలుచుకున్నారన్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపును అందుకున్నారు. ఇటీవల నిర్వహించిన భారీ వేడుకలో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుండి ప్రత్యేక సిఫార్సులు పొందారన్నారు. నెక్స్ట్ వేవ్ దార్శనిక విధానం, దాని సిగ్నేచర్ సీసీబీపీ 4.0 ప్రోగ్రామ్‌ల ద్వారా భారత దేశం డిజిటల్ పరివర్తనను నడపడానికి సిద్ధంగా ఉన్న టాలెంట్ పూల్‌ను పెంపొందించడం ద్వారా యువతను తాము కోరుకునే సాంకేతిక నైపుణ్యాలతో శక్తివంతం చేయడం కొనసాగిస్తోందని, అగ్రశ్రేణి కంపెనీలతో పరిశ్రమకు సిద్ధంగా ఉన్న అభ్యర్థులను సజావుగా కనెక్ట్ చేయడం ద్వారా దేశం అభివృద్ధి చెందుతున్న ఐటీ రంగంలో నానాటికి పెరుగుతున్న టెక్ టాలెంట్ డిమాండ్‌ను నెక్స్ట్ వేవ్ తీరుస్తుందని ఆయన పేర్కొన్నారు.



ప్రజా ఏక్తా పార్టీ మేనిఫెస్టో విడుదల

జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్

నవతెలంగాణ -సుల్తాన్‌బజార్

ప్రజా ఏక్తా పార్టీ మేనిఫెస్టోను గౌలిగూడలోని కేంద్రపాటి కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ పార్టీని ప్రజలు గెలిపించాలని కోరారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తర్వాత పార్టీ మేనిఫెస్టో వివరాలను వెల్లడించారు. "పంచ ప్రాణాలు" ఉచిత విద్య, ఉచిత వైద్యం, పాడిపంటలే ప్రాణం, (10 ఎకరాలలోపు ప్రభుత్వ పెట్టుబడులు మరియు డెయిరీ శాఖ), మహిళామహారాణి(నెలకు రూ.3,000 నుండి రూ.10,000), నేటి బాలలే రేపాటి పౌరులు (నెలకు రూ.3,000 నుండి 10,000), కృషితో నాస్తి దుర్భిక్షం (కోరిన ప్రతి ఒక్కరికీ ఉపాధి) ఈ పథకాలను అమలు చేస్తామని వివరించారు. అనంతరం అభ్యర్థులను ప్రకటించారు. ఎమ్మెల్యే అభ్యర్థులు నరేష్ దుత్తాల (41- దుబ్బాక), సాంబ రవీందర్నాథ్ (57-ముషీరాబాద్), ముఖేష్ మేరు (94-భోంగీర్), యం నరేష్ గౌడ్ (49-%హదీ% నగర్), ధర్మేందర్ తివారీ (47-ఉప్పల్) తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి

నవతెలంగాణ- సంతోష్ నగర్

మలక్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న మదలంగి సురేష్ (50) వాకింగ్ చేస్తుండగా గుండె పోటుతో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లాకు చెందిన సురేష్ 2000 సంవత్సరం బ్యాచ్ కానిస్టేబుల్. నగరంలోని సంతోష్‌నగర్ ఈస్ట్ మారుతినగర్లో ఉంటున్నారు. అతనికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. బుధవారం ఉదయం 7 గంటలకు వాకింగ్ చేస్తున్న సురేష్ ఒక్కసారిగా కింద పడిపోయాడు. తోటి వాకర్స్ వెంటనే కంచన్ బాగ్ డీఆర్డీఓ అపోలో ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న సౌత్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగం చంద్రశేఖర్ ఆసుపత్రికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు అనూహ్య స్పందన



సనత్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలిమ

నవతెలంగాణ-బేగంపేట

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీమ్‌లకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంటింటి అభయ హస్తం పేరుతో ప్రచారంలో భాగంగా గురువారం మోండా మార్కెట్ డివిజన్లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీ స్కీమ్‌లను ఇంటింటికీ వెళ్లి ప్రతి ఆడపడుచుకు అర్థమయ్యేలా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఇన్ని సంవత్సరాలుగా మోండా మార్కెట్‌లో ఎందుకు అధునాతన భవనం నిర్మించలేదని ప్రశ్నించారు. అవినీతి రహిత పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు సామాన్య ప్రజలకు అందించడంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో తన గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.

c m y k

కుటిల రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్



- హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆందోజ్ సత్యం చారి

నవతెలంగాణ - హస్తినాపురం

రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ కుటిల రాజకీయాలు చేస్తుందని హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆందోజ్ సత్యం చారి మండిపడ్డారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని నందనవనంలో బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిల తీరును నిరసిస్తూ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరిట చేస్తున్న మేలును ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలక్షన్ కమిషన్‌కు తప్పుడు ఫిర్యాదు చేసి, ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు బంధు, దళిత బంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సంక్షేమ పథకాల పట్ల నీచమైన ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ ఎన్నికలలో డిపాజిట్‌లు కూడా దక్కవని అన్నారు. తెలంగాణ ప్రజలు వారి కల్లబొల్లి మాటలు నమ్మే పరిస్థితులలో లేరని చెప్పారు. రాష్ట్రం కేసీఆర్ పరిపాలనలో ఎంతో సుభిక్షంగా ఉందన్నారు. మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన కొనసాగించడం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆర్. పద్మ శ్రీనివాస్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు బాలం ఈశ్వర్, డేరంగుల కృష్ణ, అమలగోపి సింగ్ నాయక్, కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ నారగోని శ్రీనివాస్ యాదవ్, కంచర్ల శివారెడ్డి, శ్రీను నాయక్, నాగిరెడ్డి, ఇంద్రారెడ్డి, మహిళా ప్రెసిడెంట్ బుజ్జి గోపాల్, ఆదిలక్ష్మి, అనిత, కాంతమ్మ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ - నాగోల్

ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిలిపివేయాలని కోరుతూ టీపీసీసీ అధ్యక్షుడు రేంవంత్ రెడ్డి ఎలక్షన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చిరంజీవి, ఉపాధ్యక్షుడు గవ్వ శ్యామ్ సుందర్ రెడ్డి, కట్ట ఈశ్వరయ్య, జగన్ మోహన్ రెడ్డి, శంకర్, వినోద్, యాదయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దు

- రాచకొండ సీపీ

నవతెలంగాణ- హయత్ నగర్

రాబోయే ఎన్నికల్లో చట్ట విరుద్ధమైన, నేర కార్యకలాపాల్లో పాల్గొని భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దని రాచకొండ సీపీ దేవేందర్ సింగ్ చౌహాన్ హెచ్చరించారు. రాచకొండ కార్యాలయంలో కోర్ట్ ప్రొసీడింగ్స్ నిర్వహించి, క్రిమినల్ ప్రొసీజర్ ప్రకారం బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నవంబర్‌లో జరిగే అసెంబ్లీ ఎలక్షన్ల నేపథ్యంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా, ఎలక్షన్స్ సజావుగా జరగడానికి, వివిధ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని 12



పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాబోయే ఎన్నికలు ప్రశాంతంగా జరగాలనే ఉద్దేశంతో గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన హిస్టరీ షీటర్లకు గురువారం ఎల్బీనగర్‌లోని కమిషనర్ క్యాంపు మందిని బైండోవర్ చేసినట్టు వెల్లడించారు. నేర చరిత్ర కల్గిన వారు సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు చట్ట విరుద్ధమైన నేర కార్యకలాపాలలో పాల్గొని భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దని కమిషనర్ హెచ్చరించారు.

సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో నగదు పట్టివేత



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో సుల్తాన్ బజార్ ఏసీపీ బాలగంగిండ్డి ఆదేశాల మేరకు గురువారం సుల్తాన్ బజార్ ఎస్ఐ నరేష్, ఎస్ఐ శ్వేతలు రెండు బృందాలుగా వాహనాల తనిఖీలు చేపట్టారు. గుజరాతి గల్లి కోఠి వద్ద వాహనాల తనిఖీల్లో అక్షయ్ కుమార్, మహమ్మద్ రావుదిన్ వద్ద నుండి రూ.7,69,300 స్వాధీనం చేసుకున్నారు. మరో బృందం ఏళ్ల ప్రవీణ్ కుమార్ వద్ద నుండి రూ.7,5,900 నగదుకు వారు ఎలాంటి పత్రాలు చూపకపోవడంతో ఆ డబ్బును స్వాధీనం చేసుకొని సీజ్ చేసి రిటర్నింగ్ అధికారికి పంపామని ఏసీపీ బాలగంగిరెడ్డి, ఇన్ స్పెక్టర్ కే ముత్తు తెలిపారు.

యువత రాజకీయాల్లోకి రావాలి



- మార్పు కోసమే రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తున్న
- ధర్మ సేన సేవా సంస్థ ఛైర్మన్ తలారి దినకరన్

నవతెలంగాణ - ముషీరాబాద్

యువత రాజకీయాల్లోకి వస్తేనే అభివృద్ధి సాధ్యం అని ధర్మ సేన సేవా సంస్థ ఛైర్మన్ తలారి దినకరన్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... నియోజక వర్గంలో మార్పు కోసమే రాబోయే ఎన్నికలో ఇండిపెం డెంట్‌గా పోటీ చేస్తున్నానని స్పష్టం చేశారు. ఎన్ని రాజకీయ పార్టీలు వచ్చినా, ఎంత మంది ఎమ్మెల్యేలు నియోజక వర్గంలో గెలిచినా ఏ మాత్రం అభివృద్ధి, సంక్షేమం జరగడం లేదన్నారు. యువత రాజకీయాల్లోకి వస్తేనే నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. గతంలో ప్రకృతి విపత్తులు జరిగిన సమయంలో, కరోనా విపత్కర రోజుల్లో తాను పేద ప్రజలకు అనేక సేవా కార్య క్రమాలను చేపట్టానని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని ప్రజలు, యువత తనకు మద్దతు ఇస్తున్నారని, తాను ఈ ఎన్నికలో గెలిస్తానని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గం మార్పు కోసం తనను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

బ్యాలెట్ బాక్స్‌ల పరిశీలన

నవతెలంగాణ - ధూల్ పేట్

గోషామహల్ నియోజకవర్గానికి కేటా యించిన బ్యాలెట్ బాక్స్ లను సీపీఐ(ఎం), బీజేపీ, బీఎస్పీ, టీడీపీ పార్టీల ప్రతినిధులు నియోజక వర్గం ఎన్నికల అధికారి(ఆర్ఓ) విక్టర్‌లతో కలిసి గురువారం పరిశీలించారు. తర్వాత ఆయా పార్టీల ప్రతినిధుల సమక్షంలో బ్యాలెట్ బాక్స్‌లను విక్టరీ ప్లే గ్రౌండ్ నుండి కోటి ఉమెన్స్ కాలేజ్ ప్రాంగణానికి తరలించారు. ఈ పరిశీలనలో ఆర్ ఓ విక్టర్, ఏ ఆర్ ఓ సయేదుద్దిన్, సీపీఐ(ఎం) నాయకులు పి. నాగేశ్వర్, బీజేపీ నాయకులు ఎం.కృష్ణ,



బీఎస్పీ నాయకులు శేఖర్, టీడీపీ నాయకులు వినోద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'శాస్త్రీయ గానంలో మాధుర్యం'

నవతెలంగాణ- కల్చరల్

శాస్త్రి సంగీత సాధనతో భాష స్వరాలపై పట్టు సాధించడం వలన ఆయన గానంలో శాస్త్రీయత మాధుర్యం కలగలసి ఉంటాయని కలాధరి సాంస్కృతిక సంస్థ స్థాపకుడు సీ.ఎస్. మోహన్ రావు అన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభలో కలాధరి సంస్థ నిర్వహణలో తెలుగు సినీ పాటల విభావరి జరిగింది.



ప్రముఖ గాయని వీ. ఎ.లక్ష్మి గోవింద రావు, మోహన్ రావులతో కలసి పాడిన యుగళ గీతాలు శ్రోతలను రంజింప జేశాయి. పద్మావతి, మురళీధర్‌లు కూడా పాల్గొన్నారు. సినీ జర్నలిస్ట్ ఎస్.వీ.రామారావు వ్యాఖ్యానం సందర్భోచితంగా వుంది. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో గాయనీ గాయకులతో కలసి మోహన రావు లాంఛనంగా వై ఆర్.శాస్త్రి ని సత్కరించారు. శాస్త్రి ధన్య వాదాలు తెలుపుతూ అలనాటి పాటలను మధురంగా గానం చేశారు.

13

నవతెలంగాణ

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

శుక్రవారం | అక్టోబర్ 27, 2023 | www.navatelangana.com

ప్రాచీన సంప్రదాయాలకు దర్పణం పరంపర



నవతెలంగాణ-కల్చరల్

విదేశీ విద్య ఉద్యోగం అంటే కొన్నేండ్ల క్రితం వ్యతిరేక భావాలు ఉండేవి. ఆ వాస్తవిక నేపథ్యంలో నాటి సంప్రదాయాలకు దర్పణంగా పరంపర నాటకం రవీంద్రభారతి ప్రధాన వేదిక పై ప్రదర్శితమైంది. సాధారణ బ్రాహ్మణ కుటుంబంలో నాటి ఆచార వ్యవహారాలు చివరకు అవసరాలకు అనుగుణంగా అభ్యుదయ భావాలను స్వాగతించటం నాటకంలోని కధాంశం. కాగా కస్తూరి రాజశేఖర్ రచించిన పరంపర నాటకానికి ద్వాదశి వెంకట చంద్ర శేఖర్ దర్శకత్వం వహించగా గుడివాడకు చెందిన శ్రీ కృష్ణ తెలుగు థియేటర్స్ వారు ప్రదర్శించారు నెల నెలా టికెట్ పై నాటకంను ఉద్యమంలా నిర్వహిస్తున్న ప్రముఖ నాటక సంస్థ రస రంజని నిర్వహణలో ఈ నాటకం ప్రదర్శితమైంది.

కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ అసంబ్లీకి ఎన్నికల నగారా మోగింది. నవంబర్ 30న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో అన్ని పార్టీలు దూకుడు పెంచుతున్నాయి. ఇప్పటికే ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థులను ప్రకటించిన పలు పార్టీలు ప్రచారానికి సన్నద్ధమయ్యాయి. కూకట్‌పల్లి బీఆర్ఎస్ అభ్యర్థిగా మూడోసారి బరిలోకి దిగిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపు కోసం ఫతేనగర్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ముమ్మర ప్రచారం చేపట్టారు. భరత్ నగర్‌లోని హరిహర క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్పొరేటర్ గౌతమ్ నగర్ నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను మించి బీఆర్ఎస్ మేనిఫెస్టో ఉందని వివరించి ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ప్రచారంలో భాగంగా ప్రజల్లోకి బీఆర్ఎస్ మేనిఫెస్టోను పూర్తిగా తీసుకెళ్లాలని పార్టీ క్యాడర్‌కి ఎమ్మెల్యే సూచించినట్టు కార్పొరేటర్ తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలను ఎటాక్ చేస్తూనే, బీఆర్ఎస్‌కు మళ్లీ పట్టం కట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల సందర్భంగా గత తొమ్మిదిన్నరేండ్లుగా తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించనున్నారు. మూడోసారి బీఆర్ఎస్‌ను గెలిపిస్తే ప్రజలకు ఏం చేయబోతు న్నామో చెప్పనున్నారు. ఈ కార్యక్రమంలో కంచి బిక్షపతి, దత్త రావు, సుదర్శన్ రెడ్డి, శశి, సత్యం, బస్వరాజు, నాగేందర్, రవి, స్వామి, మహాలక్ష్మి, వరలక్ష్మి పాల్గొన్నారు.

వివేకానంద్ పై పోలీస్ స్టేషన్‌లో శ్రీశైలం ఫిర్యాదు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఓ టీవీ ఛానల్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్‌లో నిర్వహించిన గెలుపు ఎవరిదీ? కార్యక్రమంలో ప్రజా సమస్యలు లేవనెత్తితే కూన శ్రీశైలం గౌడ్ బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్ నాపై దాడి చేశారు. సూరారం పోలీస్ స్టేషన్ వద్ద అర్ధ రాత్రి వరకు సాగిన ఉత్కంఠ. శ్రీశైలం గౌడ్‌కు మద్దతుగా వేలాదిగా పోలీస్ స్టేషన్‌కు తరలివచ్చిన బీజేపీ శ్రేణులు, అభిమానులు. సూరారం పోలీస్ స్టేషన్ వద్ద మీడియాతో కూన శ్రీశైలం గౌడ్ కామెంట్స్. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్ నాపై చేసిన భౌతిక దాడి కుత్బుల్లాపూర్ ప్రజలంతా చూసారు. ఓడిపోతాననే భయంతోనే ముందస్తు పథకం ప్రకారం ఎమ్మెల్యే నాపై దాడి చేసాడు.. పోలీసులు బీఆర్ఎస్ పార్టీకి తొత్తుల్లా వ్యహరిస్తున్నారు. టీవీ డిబేట్‌లో ప్రజా సమస్యలు లేవనెత్తితే నా చెయ్యి విరిచి, నా గొంతు నొక్కి నన్ను చంపే ప్రయత్నం చేసాడు. బందోబస్త్ పెట్టమని పోలీసులకు ముందే చెప్పిన పట్టించుకోలేదు. బీజేపీ కార్యకర్తలు, నా అభిమానులు ఎవ్వరూ సహనం కోల్పోవద్దు. చట్టం తనపని తాను చేసుకుపోతుంది.కుత్బుల్లాపూర్ ప్రజలే ఇటువంటి రౌడీకి తగిన బుద్ది చెప్తారన్నారు.

ఓటర్ల జాబితాలో బీఎల్‌వోలు పనితీరు భేష్

- తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలువాలి
- పాతబస్తీ అసెంబ్లీ సెగ్మెంట్ల బీల్‌వోలు, సూపర్‌వైజర్లు
- జిల్లా ఉప ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

పోలింగ్ బూత్ స్థాయి అధికారులు ఓటర్ల జాబితాలు తయారు చేయడంలో చాలా సమర్థవంతంగా పనిచేశారని హైదరాబాద్ జిల్లా ఉప ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం హైదరాబాద్ జిల్లా పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలైన మలక్‌పేట్, యాకుత్ పురా, గోషామహల్, కార్వాన్, చార్మినార్, బహదూర్‌పురా చాంద్రాయణగుట్ట బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క బీఎల్‌వో తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి పరిచయం చేసుకొని వారికి ప్రౌడ్ టు ఓటు అనే స్టిక్కర్, పాంప్లెంట్, ఓటర్ స్లిప్పులను అందజేయడంతో పాటు వారి ఇంటికి స్టిక్కర్ అంటించి పోలింగ్ బూత్ పేరు, ఎక్కడ ఉన్నదని తెలియజేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలో మౌలిక సదుపాయాలైన ర్యాంపు, వీల్ చైర్ తాగునీరు ,మరుగుదొడ్లు అందుబాటులో ఉండేటట్టు చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఓటర్‌ను కలిసి ఓటు వేయడానికి వచ్చే విధంగా వారిని చైతన్య పరచాలన్నారు. బీఎల్‌వోలు ఓటర్ల జాబితాలను తయారు చేయడంలో ఎంతో సమర్థవంతంగా పనిచేశారని, అదేవిధంగా ఎన్నికలు సజావుగా నిర్వహించడంలోనూ ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. వారికి ఏమైనా సమస్యలు ఉంటే ఇప్పుడే ముఖాముఖిగా నివృత్తి చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రపరిధిలో ఉన్న ప్రతి ఓటర్‌పై బీఎల్‌వోలు అవగాహన కలిగి ఉండాలని, సెక్టార్ అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. త్వరలో పోలింగ్ అధికారులు వస్తారని, వారితో సమన్వయం చేసుకోవాలన్నారు. ఓటర్ స్లిప్పులను ప్రతిఒక్కరికి అందజేయాలన్నారు. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ స్లిప్పులు ఇచ్చేటప్పుడు ఆ ఇంట్లో ఏ.ఎస్.డి(ఆబ్సెంట్, షిఫ్ట్, డెడ్) ఓట్లు ఏమైనా ఉంటే వారికి సంబంధించిన స్లిప్పులను రిటర్నింగ్ అధికారికి లిస్టుతో అందజేయాలన్నారు. బీల్‌ఎల్‌వోలు పోస్టల్ బ్యాలెట్‌లను(ఫామ్ 12డి) అవసరమైన వారికి, ఎన్నికల విధులలో ఉన్నవారు, వికలాంగులు, 80 ఏండ్లు పైబడిన వారు అడిగినట్లయితేనే వారికి ఇవ్వాలని సూచించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఉన్న వీఐపీలను గుర్తించి వారి పేర్లు ఓటర్ జాబితాలో ఉన్నది లేనిది గుర్తించి లేనట్లయితే వారి పేర్లు నమోదు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్ సహాయ కేంద్రం ఏర్పాటు చేసి కేంద్రానికి వచ్చేవారు వారి పేరు చెప్తే వెంటనే జాబితాలో వారి ఓటర్ నెంబరు తెలియజేస్తే ఓటు వేయడానికి సులువుగా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటింగ్ శాతం పెరగడానికి కృషి చేయాలన్నారు. బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు ఎన్నికల కార్యక్రమం పూర్తయ్యే వరకు విధులు నిర్వహిస్తారని, రోజువారి డ్యూటీనే కాకుండా వారు అదనంగా ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నదున కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, ఏఆర్వోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మైనంపల్లిని విమర్శించే స్థాయి మీది కాదు

- స్థానికే తరుడు మర్రి రాజశేఖర్ రెడ్డికి టికెట్ ఇస్తే గమ్మున ఎలా ఉన్నారో చెప్పాలి : కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఓనమాలు తెలియని మీకు రాజకీయ భిక్ష పెట్టిన వ్యక్తి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అని మీకు ఆయనను విమర్శించే స్థాయి లేదని 135 డివిజన్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...వంటింటికే పరిమితమైన మిమ్మల్ని రాజకీయాల్లో ప్రోత్సహించిన నిజమైన నాయకుడు ఎమ్మెల్యే మైనంపల్లి అన్నారు. మీకు ఆయన టిక్కెట్ ఇప్పించి మీ తరుపున ఆయన ఇంటి ఇంటికి వెళ్ళి ప్రజలను ఓట్లు అడిగి వేయిస్తే మీరు, నేడు కార్పొరేటర్‌గా గెలిచారని ఇది గుర్తుంచు కోవాలని వారు సూచించారు. మీ స్థాయి మరచి, ఎమ్మెల్యే పైనే ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. ఇటీవల కార్పొరేటర్,ఎమ్మెల్యే పై చేసిన విమర్శలను వారు తప్పు పట్టారు. మళ్లీ ఇలా చేస్తే తాము సహించబోమంటూ వారు హెచ్చరించారు. స్థానికులకే మల్కాజిగిరి టికెట్ ఇవ్వాలని పట్టుబట్టిన మీరు, స్థానికే తరుడు మర్రి రాజశేఖర్ రెడ్డికి టికెట్ ఇస్తే గమ్మున ఎలా ఉండి పోయారో డివిజన్‌లో ప్రజలందరికీ తెలిసిందే నన్నారు. స్థానికేతరుడికి టికెట్ ఇస్తే మీరు ఎట్లా మద్దతు ఇస్తున్నారంటూ బిఆర్ఎస్ కా ర్పొరేటర్ల ను, నాయకులను కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. మీ స్థాయి మరచి ఎమ్మెల్యే పై ఎటువంటి ఆరోపణలు చేసినా ఊరుకునేది లేదంటూ కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, బి.ఎం రమేష్, బాలకృష్ణారెడ్డి (కిట్టు), రఘునాథ్, మల్లెల శివ కృష్ణ గౌడ్, సంజీవ్ కుమార్, సాయికుమార్, గాయత్రి, రమాదేవి, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన కార్పొరేటర్ మహేందర్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ని బుధవారం రోజున ఓ ఛానల్‌లో నిర్వహించిన చర్చా కార్యక్రమంలో అధికార బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ప్రవర్తించిన తీరుపై అక్కడ జరిగిన దాడి ఘటనను అడిగి తెలుసుకున్నారు. శ్రీశైలం గౌడ్ మూసాపేట్ కార్పొరేటర్ కోడిచేర్ల మహేందర్ ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు.



గాజాలో మంటగలుస్తున్న మానవత

నెల్లూరు నరసింహారావు



గాజాపై ఎడతెగకుండా సాగుతున్న ఇజ్రాయిలీ బాంబు దాడులవల్ల అక్కడ నివసిస్తున్న 23 లక్షల పాలస్తీనా వాసుల జీవనం నరకప్రాయంగా మారింది. అధికారికంగా ప్రకటించిన 7000 మరణాలకు అదనంగా 14 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. అక్కడి ప్రజలకు ఆహారం, తాగు నీరు, చమురు అందు బాటులో లేకుండా పోయాయి. ఇజ్రాయిల్ 'ఆకలిని ఆయుధం'గా వాడుతోందని ప్రపంచ స్థాయి చారిటీ సంస్థ ఆక్స్ ఫాం విమర్శించింది. అక్టోబర్ 9వ తేదీ నుంచి కేవలం 2శాతం ఆహార సరఫరా మాత్రమే గాజాను చేరింది.

చమురు కొరత వల్ల, ఇజ్రాయిలీ బాంబింగ్ కారణంగా చెడిపోయిన రోడ్లవల్ల స్థానిక సర ఫరాలను కూడా ప్రజలకందించలేకపోయారు. విద్యుచ్ఛక్తి లేకపోవటంతో రిఫ్రిజి రేటర్లు పని చేయనందున ఆహార పదార్థాలను నిల్వచేయటం కూడా సాధ్యపడటం లేదు. ఇజ్రాయిలీ బాంబింగ్ కారణంగా బేకరీలు, సూపర్ మార్కెట్లు మూతపడ్డాయి. దానితో ఆహారం దొరకటం మరింత కష్టమైపోతోంది. గాజాలో ఒక్కో వ్యక్తికి కేవలం మూడు లీటర్ల నీరు మాత్రమే లభ్యమౌతోంది. మనవ సంక్షోభంలో కూడా ప్రతి మనిషికి 15లీటర్ల నీరు అవసరం ఉంటుందని ఐక్యరాజ్య సమితి చెబుతోంది. అంటే గాజా ప్రజలకు అవసరమైన నీటిలో కేవలం 5వ వంతు మాత్రమే అందుతోంది. రాఫా సరిహద్దు నుంచి సరఫరా అవుతున్న వంట సామాగ్రిని నీటి కొరత ఏర్పడినందున ప్రజలు ఉపయోగించుకోలేక పోతున్నారు. ఆకలిని ఆయుధంగా మార్చటాన్ని ఎటువంటి పరిస్థితుల్లోనూ సమర్థించ కూడదని, మానవత్వం మంటగలుస్తుంటే ప్రపంచ నాయకులు చూస్తూ కూర్చోకూడదని ఆక్స్ ఫాం మధ్యప్రాచ్య రీజినల్ డైరెక్టర్ శాల్లీ అబీ ఖలీల్ అన్నారు.

ప్రపంచ నాయకుల్లో ఇజ్రాయిలీ మారణకాండను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పూర్తిగా సమర్థిస్తున్నాడు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌లో కలిసి మాట్లాడుతూ పాలస్తీనా ప్రజలు తమ ప్రతిఘటనకు మూల్యం చెల్లిస్తున్నారని బైడెన్ అన్నాడు. అమెరికా దాని మిత్ర సామ్రాజ్యవాద దేశాలు ఇజ్రాయిల్ కు పూర్తి స్వేచ్ఛనిచ్చాయి. ఆ ప్రాంతంలో అవసరమైతే యుద్ధానికి కూడా సిద్ధపడుతున్నాయి. అమెరికా ఇప్పటికే రెండు విమాన వాహక యుద్ధ నౌకలను ఇజ్రాయిల్‌కు మద్దతుగా పంపింది. ఇరాక్, సిరియా, సౌదీ అరేబియా, కువాయిట్‌లలో తిష్టవేసిన అమెరికా సైన్యాల రక్షణకు 11 క్షిపణి రక్షణ వ్యవస్థలను మోహరించటం జరిగింది. ఇరాన్‌తో యుద్ధం చెయ్యాలనే లక్ష్యంతో అమెరికా ఇదంతా చేస్తోంది. సామ్రాజ్యవాద దేశాలు ఇజ్రాయిల్‌కి ఇచ్చిన అనైతిక స్వేచ్ఛ వల్ల పాలస్తీనాలో ఊహాతీత మానవ సంక్షోభం ఏర్పడింది. ఇందుకు ఉదాహరణగా ఇప్పటివరకు 24మంది జర్నలిస్టులు హతులయ్యారు. నుసైరత్ శరణార్థుల క్యాంపుపై ఇజ్రాయిల్ చేసిన వైమానిక బాంబు దాడిలో గాజా అల్ జజీరా బ్యూరో ఛీఫ్ వాయెల్ దాదౌ తన భార్యను, ఇద్దరు పిల్లలను పోగొట్టుకున్నాడు. రాఫాలో ఐక్యరాజ్య సమితికి చెందిన ఒక పాఠశాలలో తలదాచుకున్న వారికి సమీపంలో బాంబు పేలటం వల్ల విపరీతమైన నష్టం వాటిల్లింది. ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన వ్యవస్థ అంతా పతనం అవటం వల్ల క్షతగాత్రులకు కనీస వైద్య సౌకర్యాలు అందటం లేదు. ఉత్తర గాజాలోని కమల్ అద్వాన్ హాస్పిటల్ ఒక సామూహిక సమాధి అవుతుందని కరెంటు సరఫరాకి అవసరమైన చమురు అందుబాటులో లేకుండా పోయిన స్థితిలో అక్కడ పని చేస్తున్న డాక్టర్ హుస్సమ్ అల సాఫియా అన్నారు. వందలాది క్షతగాత్రులతో, చనిపోయిన పిల్లలతో హాస్పిటల్ నిండిపోయిందని, పరిస్థితి హృదయవిదారకంగా ఉందని ఆమె అన్నారు. ఇటువంటి పరిస్థితి గాజాలోని ప్రతి హాస్పిటల్ ఎదుర్కొంటోంది.





బాస్మతి రైస్‌లో కల్తీ అరికట్టడంపై అవగాహన

నవతెలంగాణ - హైదరాబాద్

బాస్మతి రైస్ లో కల్తీని అరికట్టడమే లక్ష్యంగా ఇండియా గేట్ కేఆర్‌బిఎల్ బాస్మతి రైస్ (ఇండియా గేట్), ఈట్ రైట్ తో కలిసి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లో -బాస్మతి రైస్ నో కాంప్రమైజ్- కాన్ క్లేవ్ 2023 నిర్వహించారు. నెలరోజుల పాటు సాగిన రోడ్ షో అనంతరం, దేశవ్యాప్తంగా ఉన్న ముఖ్య ప్రభుత్వ అధికారులు ఆహార భద్రతాధికారులతో ఈ కాన్ క్లేవ్ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కేఆర్‌బిఎల్ లిమిటెడ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ మిట్టల్ మాట్లాడుతూ..భారతీయ బాస్మతి బియ్యం గొప్ప వారసత్వం, ప్రాచీన ప్రతిమను రక్షించడానికి .. బాస్మతికి ఎఫ్ ఎస్.ఎస్.ఏ.ఐ ప్రమాణాలను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రయత్నాలు చేస్తోంది. నిజానికి ఇది ఒక విశేషమైన అడుగు. నాణ్యతా ప్రమాణాల స్థిరమైన క్షీణతను చూస్తున్నాం. త్వరితగతిన లాభాలు పొందేందుకు కల్తీకి పాల్పడుతున్న వారిని కూడా చూస్తున్నాం. ఈ ధోరణిని కొనసాగించడానికి అనుమతించలేం. ఎఫ్ ఎస్.ఎస్.ఏఐ నిబంధనలను ప్రవేశపెట్టడం సరైన సమయంలో సరైన చర్య. బాసుమతి విలువ గొలుసుతో పాటుగా వాటాదారులకు అవగాహన కల్పించడం, సాగు నుండి పంట అనంతర నిర్వహణ, మిల్లింగ్, ప్రాసెసింగ్, మార్కెటింగ్ వరకు వివిధ స్థాయిల్లోని ప్రభుత్వ సంస్థల ద్వారా అమలు చేయాల్సిన కఠినమైన నిబంధనలను ప్రవేశపెట్టాలి. ఈ కొత్త ప్రమాణాల విజయాన్ని ఆశిస్తున్నాం అని అన్నారు.

మ్యాచ్ కోసం అత్యుత్తమ విధానాన్ని పరిచయం చేస్తున్న టిండర్ మ్యాచ్ మేకర్

నవతెలంగాణ - హైదరాబాద్

ఫ్రెండ్ టెస్టులో ఉత్తీర్ణత సాధించే సామర్థ్యం ఉన్న మ్యాచ్ కోసం అత్యుత్తమ విధానాన్ని టిండర్ మ్యాచ్మకర్ పరిచ యం చేస్తుంది. యాప్లో పొటె న్షియల్ మ్యాచ్లను నేరుగా సిఫార్సు చేయడం ద్వారా బెస్టీలు, బామ్మలు ఒకేలా మీ వ్యక్తిగత క్యుపిడ్లా వ్యవహరించేలా కొత్త ఫీచర్ చేస్తుంది. ఈ ఫీచర్ ఫ్రెండ్ టెస్ట్ ని టిండర్లో చేర్చడం ద్వారా ఆధునిక డేటింగ్ను టీమ్ స్పోర్ట్ చేస్తోంది. పొటెన్షియల్ మ్యాచ్లను వీక్షించేందుకు సూచించేందుకు వినియోగదా రులు ఇప్పుడు టిండర్ ప్రొఫైల్ని కలిగి ఉన్నా లేదా లేకపోయినా ఇతరులను ఆహ్వానిం చవచ్చు. టిండర్ మ్యాచ్ మేకర్ ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇండియా, ఇండోనేషియా, జపాన్, మెక్సికో, దక్షిణ కొరియా, స్పెయిన్, థాయిలాండ్, యునైటెడ్ కింగ్డమ్, వియత్నాంలలో అందుబాటులో ఉంది. టిండర్ లోని చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మెలిస్సా హెూబ్లీ మాట్లాడుతూ.... పలు సంవత్సరాలుగా, సింగిల్స్ టిండర్లో తమ తదుపరి మ్యాచ్ను కనుగొనడంలో సహాయం చేయమని తమ స్నేహితులను అడిగారన్నారు. ఇప్పుడు తాము టిండర్ మ్యాచ్మేకర్తో దీన్ని చాలా సులభం చేస్తున్నామని చెప్పారు. మీ డేటింగ్ ప్రయాణంలో, మీకు దగ్గరగా ఉన్న వారి దృష్టికోణం నుంచి మీరు పట్టించుకోని అవకాశాలను చూడటంలో ఇది మీకు సహాయ పడుతుందని వివరించారు.

మార్వెల్ స్టూడియోస్‌లోకి సరికొత్త సీజను డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ప్రసారం

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రేక్షకులు అత్యంత ఆసక్తితో వేచి చూస్తున్న మార్వెల్ స్టూడియోస్‌లోకి రెండవ సీజన్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ప్రత్యేకం గా ఇంగ్లీషు, హిందీ, తమిళం, తెలుగులో ప్రతివారం కొత్త ఎపిసోడ్లతో అందుబాటులోకి వచ్చింది. గాడ్ ఆఫ్ మిస్చీఫ్ వీక్షకులతో మరపురాని ప్రయాణాన్ని చేయించిన మార్వెల్ స్టూడియోస్ లోకి సరికొత్త సీజన్ ను డిస్నీ ప్లస్ హాట్స్టార్లో ప్రసారం చేస్తోంది. ఈసందర్భంగా మోబియస్ కొత్త రియాలిటీతో ఒప్పందానికి రావడం గురించి నటుడు ఓవెన్ విల్సన్ మాట్లాడుతూ... మొబియస్ తన నిజ జీవితం ఎలా ఉంటుందో తెలుసుకునేందుకు భయపడతాడన్నారు. ఎందుకంటే అతను టైమ్ వేరియెన్స్ అథారిటీ లో నివసిస్తున్నాడని, అది హృదయ విదారకంగా మంచిదైతే జీవితాన్ని కొనసాగించడం కష్టమవుతుందని భావిస్తుంటాడని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కొంచెం కొంచెంగా, చక్కని మార్గాన్ని రహదారిని చూస్తూ ఏమి చేయాలా అని ఆశ్చర్యపోతుంటారన్నారు. నిజంగా ఆ దారిలో వెళ్లాలనుకునే కొందరు వ్యక్తులు ఉంటారన్నారు. రెండవ ఆలోచన కూడా ఇవ్వడానికి ఇష్టపడని వారు మరికొందరు ఉంటారన్నారు. ఇది సీజన్ 2లో మోబియస్ పరిష్కరించాల్సిన సమస్య అని వివరించారు. కెవిన్ ఆర్. రైట్తో పాటు కెవిన్ ఫీగే, స్టీఫెన్ బ్రౌసర్డ్, లూయిస్ డి ఎస్పోసిటో, విక్టోరియా అలోన్సో, బ్రాడ్ విండర్బామ్, టామ్ హిడిల్టన్, జస్టిన్ బెన్సన్, ఆరోన్ మూర్హెడ్, ఎరిక్ మార్టిన్, మైకేల్ వాల్డ్రాన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా ఉండగా, ట్రెవర్ వాటర్ కట్ సహ-ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్గా ఉన్నారు. ఈ సిరీస్కు ఎరిక్ మార్టిన్ ప్రధాన రచయిత కాగా, గుగు మార్తా-రా, వున్మీ మొసాకు, యూజీన్ కార్డెరో, రాఫెల్ కాసల్, తారా స్ట్రాంగ్, కేట్ డిక్కీ, లిజ్ కార్, నీల్ ఎల్లిస్, జోనాథన్ మేజర్స్, కీ హుయ్ క్వాన్ కీలక పాత్రలు పోషించారు.

విద్యా కాషాయీకరణ దిశగా మరో అడుగు

ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో ఎన్‌సీఈఆర్టీ

- ఇండియా స్థానంలో భారత్ పేరు మార్పును వెనక్కి తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో విద్యారంగం కాషాయీకరణ దిశగా మరో అడుగు ముందుకు పడిందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ విమర్శించింది. పాఠ్యాంశాలను కాషాయీకరణ చేసేందుకు ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో జాతీయ విద్యా పరిశో ధన, శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్టీ) పనిచేస్తున్నదని తెలిపింది. ఇండియా స్థానంలో భారత్ అనే పేరు మార్పు చేయాలన్న నిర్ణయాన్ని ఎన్‌సీఈఆర్టీ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. సాంఘిక శాస్త్రం సిలబస్ రూపొందించే కమిటీ 12వ తరగతి వరకు అన్ని పాఠ్యపుస్తకాల్లో ఇండియాకు బదులు భారత్ అనే పేరుతో పిలవాలని సూచించిందని తెలిపారు. ఇది భారత రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నమైందని విమర్శించారు. ఇప్పటికే న్యూఢిల్లీలో జరిగిన జీ-20 సమ్మిట్ సమయంలో చర్చ జరిగిందని గుర్తు చేశారు. ఇందులోనే 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కి బదులుగా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని పంపి వివాదానికి బీజేపీ ప్రభుత్వం తెర లేపిందని విమర్శించారు. దానికి కొనసాగింపు గా విద్యార్థుల పాఠ్యాంశాల్లోనూ ఆర్ఎస్ఎస్ తన ఎజెండాను అమలు చేసేలా చూడ్డానికి ఈ ప్రయత్నం చేస్తోందని తెలిపారు. అందుకే ప్యానెల్ చైర్మెన్ అయిన చరిత్రకారుడు, ప్రొఫెసర్, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త అయిన ఇస్సాక్ (రిటైర్డ్), నేతృత్వంలోని ప్యానెల్ సాంఘిక శాస్త్ర పాఠ్యాంశాల్లో 'హిందూ పరాజయాలు'పై ఉన్న ప్రాధాన్యతను తగ్గించాలంటూ సిఫారసు చేసిందని పేర్కొన్నారు. ఎన్‌సీఈఆర్టీ సూచనలు భారత రాజ్యాంగ స్ఫూర్తిని విస్మరిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టికల్ 1(1) స్పష్టంగా, ఇండియా అంటే భారత్, రాష్ట్రాల యూనియన్‌గా పేర్కొందని గుర్తు చేశారు. దేశంలో అనేక సంస్థలు, రాజకీయ పార్టీలు 'ఇండియా' పేరు ను చేర్చుకున్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ కమిటీ పాఠ్యాంశాల్లో ఇలాంటి సిఫారసు చేయడం గందరగోళాన్ని సృష్టించే అవకాశ ముందని పేర్కొన్నారు. వాస్తవానికి, అధికార బీజేపీకి 'భారత్', ఇండియా రెండింటి పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శిం చారు. ఈ పేరు మార్పు అనేది ప్రధానంగా రాజ కీయ దురుద్దేశాలను రెచ్చగొట్టి వారికి అనుకూలంగా మార్చుకోవాలన్న లక్ష్యంతో బీజేపీ చేసిన వ్యూహమని తెలిపారు. ఎన్‌సీఈఆర్టీ ప్రతిపాదనను తిరస్కరించా లని దేశ ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు.

ఎన్‌సీఈఆర్టీ కమిటీ సిఫారసు ప్రజావ్యతిరేకం

- వాటిని నిర్ద్వందంగా తిరస్కరించాలి : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్టీ) నియమించిన కమిటీ పాఠ్యపుస్తకాల్లో ఇండియాకు బదులుగా భారత్ అనే పేరును చేర్చా లంటూ సిఫారసు చేయడం ప్రజావ్యతిరేకమని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి విమర్శించారు. ప్రాచీన చరిత్ర స్థానంలో పురాతన చరిత్రను చేర్చాలనీ, హిందూ రాజుల విజయాలను చరిత్రలో ఎక్కువగా చెప్పాలని సిఫారసు చేయడం నయవంచనతో కూడినదని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాటిని పరిశీలిస్తే ఆ కమిటీలో ఒక్కరికీ భారతదేశంపైగానీ, ప్రజల ఆలోచనా విధానంపైగానీ, భారత స్వాతంత్ర్యోద్యమ లక్ష్యాలు, రాజ్యాంగంపై అవగాహ న లేని మూక గుంపుగా పరిగణించాల్సి ఉంటుందని విమర్శించారు.

ఇలాంటి వ్యక్తులతో కమిటీ వేసిన ఎన్‌సీఈఆర్టీ చైర్మెన్, సభ్యులనూ తప్పుపట్టాల్సి వస్తుందని తెలిపారు. విద్యారంగంలో భారత దేశానికి దిక్సూచిగా పని చేయా ల్సిన సంస్థ నేడు మూర్ఖులతో, అజ్ఞానులతో నిండి పోయిందా?అని అనిపిస్తు న్నదని పేర్కొన్నారు. పాఠశాలల్లో ప్రతిజ్ఞా పాఠంలో 'భారత దేశం నా మాతృ భూమి' అంటూ తెలుగులో, 'భారత్ మేరా దేశ్‌హై' అంటూ హిందీలో, 'ఇండియా ఈజ్ మై కంట్రీ' ఇంగ్లీష్‌లో ఉన్నదని గుర్తు చేశారు. రాజ్యాంగం లోనూ ఇండియా, భారత్ అనే రెండు పదాలున్నాయని వివరిం చారు. ఇప్పటి కిప్పుడు ఇండియా పదం పాఠ్య పుస్తకాల్లో కన్పించకూడదంటే సిఫారసు చేసిన ఆ కమిటీ ఏ స్థాయిలో దిగజారిందనేది భావించాలని తెలిపారు.

సమైక్యతకు భంగం కలిగించే సిఫారసులను వెనక్కి తీసుకోవాలి

గతంలో జరిగిన దాన్ని చెప్పే చరిత్ర అంటారని నర్సిరెడ్డి పేర్కొన్నారు. కల్పించి చెప్పేది పురాణమని వివరించారు. చరిత్ర వాస్తవాలను చెప్పాలిగానీ ప్రస్తుత కేంద్ర పాలకులకు ఇష్టమైన రీతిలో చెప్పేది చరిత్ర కాదని తెలిపారు. అలెగ్జాండర్ జీలం నది దాటి పోరస్ రాజును ఓడించడానికి సహకరించింది హిందూ రాజని గుర్తు చేశారు.

ఘోరీ మహమ్మద్‌ను 17 సార్లు ఓడించింది, రాజపుత్రులనే చరిత్ర చెప్తుందని వివరించారు. మౌర్యుల చరిత్ర, గుప్తుల చరిత్ర, శాతవాహనుల చరిత్ర, విజయనగర సామ్రాజ్య చరిత్ర చెప్తున్న క్రమంలోనే మొగలుల చరిత్రనూ చెప్పాల్సి వస్తుందని తెలిపారు. శివాజీ చరిత్రను చెప్తున్నామని పేర్కొన్నారు.

ప్రస్తుతమున్న పాఠ్యపుస్తకాల్లో జరిగిన చరిత్రనే నేర్పారని వివరించారు. ఏ రాజు విజయం సాధిస్తే వారిపేరే చరిత్రలో ఉందని తెలిపారు. కాకతీయుల చరిత్ర, పాండ్యుల చరిత్ర, చోళుల చరిత్ర, కుతుబ్‌షాహీల చరిత్ర, అసఫ్‌జాయ్‌ల చరిత్ర అంటూ చదువుకుంటున్నామని పేర్కొన్నారు. ఇది వాస్తవమని వివరించారు. ఎక్కడ హిందూ రాజుల చరిత్ర, ముస్లిం రాజుల చరిత్ర అంటూ ఆనాడు లేదని తెలిపారు. లేనిది చేర్చాలంటూ కమిటీ సిఫారసు చేయడమంటే వారికి పిచ్చి పట్టి ఉండాలనీ, లేదంటే ఆ కమిటీ పిచ్చోళ్ల చేతుల్లోనైనా ఉండాలని విమర్శించారు. దేశ సమైక్యతకు భంగం కలిగించే ఇలాంటి సిఫారసులను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

భారతదేశ భవిష్యత్ బ్యాడ్మింటన్ లెజెండ్లను ఆవిష్కరిస్తోన్న పీఎన్బీ మెట్ లైఫ్

నవతెలంగాణ - హైదరాబాద్

బ్యాడ్మింటన్ ప్రతిభను అపూర్వంగా ప్రదర్శిస్తూ, 2023లో జరిగిన పీ ఎన్ బీ మెట్ లైఫ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపి యన్షిప్ 7వ ఎడిషన్లో తెలంగాణలోని నలుమూలల నుండి 1200 మందికి పైగా ప్రతిభావంతులైన యువ క్రీడాకారులు హాజరయ్యారు. ఈ రోజు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న క్రీడా ప్రదర్శన ప్రతిష్టాత్మకమైన రైల్వేస్ ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియంలో జరిగింది. ఉత్కంఠభరిత ముగింపులో 8 మంది వర్ధమాన బ్యాడ్మింటన్ ఛాంపియన్లు తమ విభాగాల్లో విజేతలుగా నిలిచారు. పీఎన్ బీ మెట్ లైఫ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్, ప్రపంచంలోనే అతిపెద్ద జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్గా ఇది నిలిచింది. ఈ ప్రత్యేకతను వరల్డ్ రికార్డ్ సర్టిఫికేషన్ ఏజెన్సీ (డబ్ల్యూఆర్ సీఏ) గుర్తించింది. సాత్విక్ రాంకిరెడ్డి, చేతన్ శెట్టి, పీవీ సింధు, ప్రకాష్ పదుకొణె, అశ్విని పొన్నప్ప, విమల్ కుమార్, చేతన్ ఆనంద్ వంటి దిగ్గజాలతో సహా భారతీయ బ్యాడ్మింటన్లోని ప్రతిష్టాత్మక వ్యక్తుల నుండి ఈ ఈవెంట్కు అపూర్వమైన మద్దతు లభిస్తుంది.

పండుగ సీజన్లో మరిన్ని బ్రాండ్లతో ఆఫర్లు, రివార్డతో ఇనార్బిట్ మాల్ హైదరాబాద్

నవతెలంగాణ - హైదరాబాద్

దసరా మొదలు దీపావళి వరకు, ఆపైన, అసలు పండుగలు అంటేనే చాలా సరదాగా, చాలా ఆనందంగా, మొత్తం షాపింగ్ తో కలిసి ఉంటుంది. మీకు ఇష్టమైన బ్రాండ్లు, వీక్లీ బహుమతులు, రోజువారీ గేమ్ తో కూడిన ప్రత్యేకమైన ఆఫర్ పూర్తి ప్రయోజనాన్ని పొందుతూ, హైదరాబాద్ లోని ఇనార్బిట్ మాల్లో మాత్రమే నవం బర్ 12 వరకు షాపింగ్ చేయండి. ఈ పండుగ సీజన్లో మీ షాపింగ్ అనుభవాన్ని మరింత మెరుగు పరచడా నికి, జైపోర్, అడిడాస్ ఒరిజినల్స్, నికోబార్, గాంట్, ట్రూ రెలిజియన్, మెలిస్సా, ఒనిత్సుకా టైగర్, ఎస్ అండ్ ఎన్ బై శాంతను అండ్ నిఖిల్, శాంసంగ్ వంటి కొత్త షాపింగ్ బ్రాండ్లను జోడించింది. పండుగ స్ఫూర్తి ఎక్కువగా ఉంది. ప్రకాశవంతమైన, అందమైన అలంక రణ ప్రతి ఒక్కరినీ విస్మయానికి గురిచేస్తుంది. మీరు మీ షాపింగ్ వేడుకలో మునిగి తేలుతున్నప్పుడు హృదయ పూర్వకమైన అంశాల పట్ల ఆసక్తిని పెంచుకోండి.

ఐకానిక్ వీట్ హ్యాక్స్‌ను విడుదల చేసిన వీట్

నవతెలంగాణ - హైదరాబాద్

అవాంఛిత రోమాలను నిర్మూలన ఉత్పత్తుల్లో ప్రపంచ నాయకునిగా ఉన్న వీట్, ఐకానిక్ వీట్ హ్యాక్స్‌ను విడుదల చేసింది. హ్యాక్స్‌ను వినియో గిస్తూ తమ వార్డ్ రోబ్ నుండి ఇప్పటికే ఉన్న వాటిని మళ్లీ విని యోగించడం ద్వారా మహి ళలను పండగ లకు సిద్ధం చేయడానికి భారతదేశంలో వివిధ పండగలతో ప్రేరణ చెంది ప్రోత్సహించే కాంపైన్ ఇది. ఈసంద ర్భంగా రెకిట్ స్పోక్స్ పర్సన్ మాట్లాడుతూ... చివరి క్షణంలో వీట్ అందించే సంసిద్ధతలో గొప్ప ప్రయే మం, చైతన్యాన్ని ప్రత్యేకించి అవాంఛిత రోమాలను తొలగించడం వలన మహిళలకు ముఖ్యమైన వార్డ్ రోబ్ నిర్ణయాలు తీసుకోవడంలో ప్రభా వం చూపించడంలో ప్రోత్సహించే లక్ష్యాన్ని ఐకానిక్ వీట్ హ్యాక్స్ కలిగి ఉందన్నారు. పండగ సీజన్లో గందరగోళం, ఉల్లాసాల మధ్యలో అవాంఛిత రోమాలను నిర్మూలించాలని పోకడలు తరచుగా నిర్లక్ష్యం చేయబడతాయన్నారు. వీట్ ఇంట్లో అవాంఛిత రోమాల నిర్మూలన పరిష్కారాలను సులభంగా, సమర్థవంతంగా, గొప్పగా విని యోగించడానికి మ హిళలు ప్రాధాన్యతనిచ్చే బ్రాండ్‌గా నిలిచిందన్నారు. కాం పైన్ ద్వారా, వీట్ అనుకూలమైన, చవకైన, ఇబ్బందిర హితమైన అవాంఛిత రో మాల నిర్మూలన అనుభవాన్ని కేటాయించడంలో మళ్లీ శ్రద్ధవహించిందన్నారు.

మధుమేహ రోగులకు డాక్టర్ రెడ్డీస్ ఈ-కామర్స్ వెబ్ సైట్

నవతెలంగాణ - హైదరాబాద్: డాక్టర్ రెడ్డీస్ లేబొ రేటరీస్ డైరెక్ట్-టు-కన్స్యూమర్ (డీటీసీ) ఈ-కామర్స్ వెబ్సై ట్ను ప్రారంభించింది. మధుమేహ రోగుల కోసం అనుబంధ కంపెనీ స్వాస్ వెల్నెస్ లిమిటెడ్ 'www.celevi-dawell- ness.com' పేరుతో డీసీ వెబ్ సైట్ ను ప్రారంభించిందని కంపెనీ వెల్లడించింది. టైప్ 2 మధుమేహ రోగులకు వన్- స్టాప్ సొల్యూషన్గా ఇది పని చేస్తుంది. ఈ వెబ్సైట్లో మధుమేహ రోగులకు అవసరమైన సెలివిడా శ్రేణి ఉత్పత్తులతో పాటు థర్డ్ పార్టీకి చెందిన బ్రాండ్లు కూడా లభిస్తాయి. అన్ని విధాల పరీక్షించిన తర్వాతే ఈ వెబ్సైట్లో ఉత్పత్తులను విక్రయించడానికి ఎంపిక చేసినట్లు డాక్టర్ రెడ్డీస్ బ్రాండెడ్ మార్కెట్స్ (ఇండియా, ఎమర్జింగ్ మార్కెట్స్) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎంవీ రమణ తెలిపారు. వెబ్సైట్లో బుక్ చేసుకున్న వారికి ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 18 వేల పిన్ కోడ్ ప్రాంతాల్లో ఉత్ప త్తులను డెలివరీ చేయనున్నట్లు చెప్పారు. వెబ్సైట్ ద్వారా టైప్ 2, ప్రీ డయాబెటిక్ రోగులకు భోజనం, పర్సనలైజ్డ్ డైటరీ, హెల్త్ ఇన్ఫర్మేషన్ మొదలైన సేవలను కూడా అంది స్తారు.

బిజినెస్

కుప్పకూలిన మార్కెట్లు

- సెన్సెక్స్ 900 పాయింట్ల పతనం
- రూ.3 లక్షల కోట్ల సంపద ఆవిరి
- ఏ దశలోనూ కోలుకోని సూచీలు
- బోరుమన్న మదుపర్లు



న్యూఢిల్లీ: భారత స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. వరుస గా ఆరో రోజూ నేల చూపులు చూశాయి. గురువారం సెషన్‌లో నూ సూచీలు అమ్మ కాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన షేర్లు.. ఏ దశలోనూ కోలుకోలేదు. బేర్ పంజాతో ఒక్క పూటలో లక్షల కోట్ల మదుపర్ల సంపద ఆవిరయ్యింది. తుదకు సెన్సెక్స్ 901 పాయింట్లు క్షీణించి 63,148కి పతనమయ్యింది. నిఫ్టీ కూడా 265 పాయింట్ల నష్టంతో 18,857కు పడిపోయి.. నాలుగు మాసాల కనిష్ట స్థాయి వద్ద నమోదయ్యింది. సెన్సెక్స్ ఉదయం 63,774.16 వద్ద ప్రారంభం కాగా.. ఇంట్రాడేలో 63,903 కనిష్ట స్థాయిని చవి చూసింది. విద్యుత్ రంగ సూచీలు మినహా మిగితా అన్ని రంగాలు పతనమయ్యాయి. ఒక్క పూటలోనే బీఎస్ఇ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.323.8 లక్షల కోట్ల నుంచి రూ.306 లక్షల కోట్లకు పడిపోయింది. దీంతో దాదాపు రూ.3 లక్షల కోట్ల సంపద ఆవిరయ్యింది. ఇంత క్రితం ఐదు సెషన్లలో రూ.14.6 లక్షల కోట్ల సంపద హరించుకుపోయింది. ఇజ్రాయిల్ - హమాస్ ఆందోళనకు తోడు, అమెరికన్ బాండ్‌లపై రాబడుల పెరుగుదల పెరగడం, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర అంశాలు భారత మార్కెట్ల పతనానికి ప్రధాన కారణంగా ఉన్నాయి. యుద్ధం లో పశ్చిమాసియాలోని కొన్ని దేశాలు భాగస్వామ్యం కావడంతో పరిస్థితి మరింత తీవ్రతకు దారి తీస్తోంది. ఈ పరిణామాలు అంతర్జాతీయ మార్కెట్ల ను ప్రభావితం చేస్తున్నాయి. ఆ ప్రభావం భారత ఈక్విటీ మార్కెట్లపైనా పడుతోంది. అమెరికా వడ్డీ రేట్ల పెంపు సంకేతాలు ఇన్వెస్టర్ల విశ్వాసాన్ని మరింత దెబ్బతీస్తున్నాయి. భారత ఈక్విటీ మార్కెట్లలో బ్యాంకింగ్, ఫైనాన్షియల్, ఆటో, మెటల్ రంగాల్లో అధికంగా అమ్మకాలు చోటు చేసుకున్నాయి. సెన్సెక్స్-30 ఇండెక్స్‌లో ఐదు షేర్లు మాత్రమే లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంక్, ఐటీసీ, హెచ్‌సిఎల్ టెక్, ఎన్‌టిపిసి, ఇండస్ఇండ్ బ్యాంక్ షేర్లు రాణించాయి. ఎంఅండ్ఎం, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, నెస్లే ఇండియా, టైటన్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, టెక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, మారుతీ, టాటా మోటార్స్ షేర్లు అత్యధికంగా 4 శాతం వరకు నష్టపోయిన వాటిలో ఉన్నాయి. బిఎస్ఇలో దాదాపు 1211 సూచీలు లాభపడగా.. 1943 స్టాక్స్ నేల చూపులు చూశాయి. మరో 101 సూచీలు యథాతథంగా నమోదయ్యాయి.

వార్డ్‌రోబ్‌కి సరికొత్త ప్రకాశాన్ని జోడిస్తున్న జిప్పో

నవతెలంగాణ - హైదరాబాద్

ఐకానిక్ విండ్‌ప్రూఫ్ లైటర్ బ్రాండ్ జిప్పో ఈ పండుగ సీజన్‌లో ప్రతి ఒక్కరికీ ప్రత్యేకమైన ఒక ఉబెర్ చిక్ లైనప్‌ను పరిచయం చేసింది. దీపావళి వేడుకలు, వివాహాల సీజన్ ప్రారంభం కావడంతో, జిప్పో తమ డిజైనర్ కలెక్షన్ కోసం ఈ సాంప్రదాయ థీమ్ నుండి ప్రేరణ పొందింది. శైలి, పనితీరు, హస్తకళల కలయిక అయిన ఈ ఆకర్షణీయమైన శైలి లైటర్‌లు భారతీయతతో కూడిన స్పర్శను కలిగి ఉంటాయి. ఇవి చక్కటి ఫ్యాషన్ యాక్సెసరీగా ఉండి, మీ వార్డ్‌రోబ్‌లో తప్పనిసరి వుండాలన్నట్లుగా నిలుస్తాయి. ప్రకాశవంతమైన, అందమైన దుస్తులు ధరించే ట్రెండ్ కు వెళ్లినప్పుడు ఇది సరైన సమయంలో వస్తుంది. వ్యక్తులు తమ ప్రత్యేక శైలిని ప్రదర్శించడానికి ఇష్టపడతారు. హై పాలిష్ ఇత్తడి లైటర్‌పై సంక్లిష్టంగా అలంకరించబడిన స్కార్పియన్ నుండి, బ్లాక్ మ్యాట్ ఫినిషింగ్ వరకు, జిప్పో ప్రతి ఒక్కరి చూపులను ఆకర్షించటం ఖాయం. ఏడు ప్రత్యేకమైన, మినిమలిస్టిక్ డిజైన్‌లను పరిచయం చేస్తూ, ఈ శ్రేణి ఆకర్షణీయమైన, ప్రకాశవంతమైన నమూనాలతో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది.

తెలుగులోనూ సందడి చేయబోతోన్న 'మాస్టర్ చెఫ్ ఇండియా'

నవతెలంగాణ - హైదరాబాద్

సోనీ లివ్‌లో గ్రాండ్ సక్సెస్ అయిన మాస్టర్ చెఫ్ ఇండియా హిందీ రియాల్టీ షో ఇప్పుడు ప్రాంతీయ భాషల్లోకి రాబోతోంది. మాస్టర్ చెఫ్ ఇండియా తమిళ, మాస్టర్ చెఫ్ ఇండియా తెలుగు అనే పేర్లతో ఈ షో తమిళ, తెలుగు భాషల్లోకి రాబోతోంది. తమిళ షోలో కౌశిక్ శంకర్, శ్రీయా అడ్కా, రాకేష్ రఘునాథన్ జడ్జ్‌లుగా వ్యవహరిస్తున్నారు. తెలుగు షోలో చెఫ్ సంజయ్ తుమ్మా, నిఖిత ఉమేజ్, చెఫ్ చలపతి రావులు జడ్జ్‌లుగా వ్యవహరించనున్నారు.

కంటి ఆరోగ్యంపై పెరగనున్న ఖర్చు

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా విడుదల చేసిన నూతన అధ్యయనం ప్రకారం, నివారించదగిన దృష్టి నష్టం భారతదేశ ఆర్థిక వ్యవస్థకు సంవత్సరా నికి 27 బిలియన్ డాలర్లు జోడిస్తుంది. 'లవ్ యువర్ ఐస్' క్యాంపెయిన్, కంటి ఆరోగ్యం ఉత్పాదకతను ఎలా మెరుగుపరుస్తుందో ప్రధానంగా వెల్లడి చేయడానికి గణాంకాలను విడుదల చేసింది. ఈ ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా కార్యాలయ శ్రేయస్సు ఎజెండాలో కంటి ఆరోగ్యాన్ని కూడా భాగం చేయాలని వ్యాపార సంస్థల అధినేతలను కోరింది. ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్నెస్ (ఐఏపీబీ), జాన్స్ హాప్కిన్స్కు చెందిన ప్రొ. కెవిన్ ఫ్రిక్లు సంయుక్తంగా నిర్వహించిన ఈ అధ్యయనంలో 50 ఏళ్లు పైబడిన వారిలో నివారించదగిన అంధత్వం వల్ల కోల్పోయే ఖర్చులను లెక్కించారు.

అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్

నవతెలంగాణ - హైదరాబాద్

అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ 2023 సందర్భంగా జర్మన్ ఆడియో దిగ్గజం సెన్ హైజర్ తమ ప్రీమియం ఆడియో ఉత్పత్తి శ్రేణిలో ఆకర్షణీయమైన రాయితీలను అందిస్తున్నట్లు వెల్లడించింది. ప్రైమ్ యూజర్లు 2023 అక్టోబర్ 7వ తేదీ అర్ధరాత్రి నుండి అధికారికంగా అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ ప్రారంభించినప్పుడు ప్రారంభ యాక్సెస్ను పొందారు. అధికారికంగా ఈ సేల్ అక్టోబర్ 8న ప్రారంభమైంది. వినియోగదారులు ఇప్పుడు అద్భుతమైన మరియు తగ్గింపులను సెన్హైజర్ యొక్క ప్రత్యేక శ్రేణి ప్రొఫెషనల్ ఆడియో ఉత్పత్తులపై పొందేందుకు సువర్ణావకాశాన్ని కలిగి ఉన్నారు. వీటిలో సెనైజర్ MKE 200, సెన్ హైజర్ XS లావ్ USB-C, సెన్హైజర్ హెచ్ 280 ప్రో, ప్రొఫైల్ యుఎస్బి మైక్రోఫోన్, సెన్ హైజర్ E835 వోకల్ మైక్రోఫోన్, సెనాజర్ XS -1, సెన్హర్ HD 25 హెడ్ఫోన్లు మరియు సెనైజర్ XS లావ్ మొబైల్ వంటి ప్రొఫెషనల్ ఆడియో ఉత్పత్తుల యొక్క విస్తృతమైన శ్రేణి వున్నాయి.

కింగోతో క్యాంపస్ యాక్టివ్వేర్ భాగస్వామ్యం

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలోని అతిపెద్ద స్పోర్ట్స్, అథ్లెయిజర్ పాదరక్షల బ్రాండ్లలో ఒకటైన క్యాంపస్ యాక్టివ్వేర్ తాజాగా 'వైబ్యూత్ ఓజీ కింగ్' పేరుతో ప్రచారం కోసం సంగీత సంచలనం కింగ్తో తన భాగస్వామ్యాన్ని వెల్లడించింది. ఈ ప్రచారం కింగ్ అభిమానులకు ఆయనను వ్యక్తిగతంగా కలుసుకునే అవకాశాన్ని అందిస్తుంది. బుక్ మై షో ద్వారా జరిగే అతని న్యూ లైఫ్ ఇండియా టూర్ కచేరీకి హాజరయ్యే అవకాశమూ కల్పిస్తుంది. ఈ ప్రచారంలో అత్యంత కీలకంగా క్యాంపస్ ఓజీ శ్రేణి నిలుస్తుంది. ఇది కింగ్ ఫ్యాషన్ ఎంపికలలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. స్వీయ- వ్యక్తీకరణకు అంతిమ ఫ్యాషన్ అనుబంధంగా పనిచేస్తుంది. షులు సంప్రదాయ ఫ్యాషన్ను అధిగమించేలా రూపొందాయి. వ్యక్తులు తమ ప్రత్యేక వ్యక్తిత్వాలను ప్రదర్శించడానికి, వారి పాదరక్షల ఎంపికల ద్వారా విశ్వాసాన్ని ప్రసరింపజేసేందుకు వీలు కల్పిస్తాయి.

ఏథర్ ఎనర్జీ ఎక్స్ఛేంజీ ఆఫర్లు

న్యూఢిల్లీ : ఏథర్ ఎనర్జీ తన ద్విచక్ర ఇవిలపై పండుగ సీజన్ సందర్భంగా ప్రత్యేక ప్రయోజనాలు కల్పిస్తున్నట్లు తెలిపింది. వినియోగదారులు ఏథర్ 450ఎస్, 450ఎక్స్‌లను కొనుగోలు చేయడానికి ఇతర వాహనాలను ఎక్స్ఛేంజీ చేయడం ద్వారా రూ.40వేల వరకు బెనిఫిట్స్ పొందవచ్చని తెలిపింది. ఎక్స్ఛేంజీ విలువతో పాటు ఫెస్టివ్ బెనిఫిట్ కింద రూ.5వేల వరకు, రూ.1500 తగ్గింపు, రూ.6వేల వరకు ఇఎంఐ క్యాష్‌బ్యాక్ ఆఫర్లను అందిస్తున్నట్లు వెల్లడించింది. 5.99 వడ్డీ రేటుతో 24 నెలల ఇఎంఐ సదుపాయాన్ని ఎంచుకోవచ్చని పేర్కొంది.